అమృతాంజనీవారి
గ్రామరమంధు
Amrutanjan
అన్ని చర్మ వ్యాధులకు

ఆంధ్రపత్రిక

అమృతాంజన్
అన్ని నొప్పులకు దివ్యామృతము

3195543

The Andhra Patrika - Madras సంపుటం 44. సంచిక 177 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO సోమవారం 30-9-1957 Reg. No. M. 1118 6 పుటలు 7 నయాపైసలు

దక్షిణ ప్రాంతంలో ఒకే భూసంస్కరణ విధానం అవలంబించాలి

ఆంధ్రుల చిరకాలవాంఛ నెరవేరింది

సర్వతోముఖాభ్యున్నతికి మార్గమేర్పడాలని పంత్ హితవు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 29: "ఆంధ్రప్రదేశ్ ఏర్పడడంతో ఆంధ్రుల చిరకాలవాంఛ నెరవేరింది. ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలను కలిపివేయడం శుభవివాహంగా పరిణమించడానికి సందుకు సంతోషం. విస్తృత రాష్ట్రానికి హైదరాబాదు రాజధాని అయింది. ఈ విలీనీకరణంవల్ల ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలోని ప్రజలు నైతికంగానూ, ఆర్థికంగానూ-అన్నివిధాలా అభ్యున్నతిచెందే మార్గమేర్పడుతుందని ఆశిస్తున్నాము" అని దేశీయ వ్యవహారాలశాఖమంత్రి పండిత గోవిందవల్లభపంత్ నిన్న అన్నారు.

దక్షిణ ప్రాంతీయ మండలిలోని రాష్ట్రాల ముఖ్యమంత్రులూ గౌరవార్థమూ, దేశీయ వ్యవహారాలశాఖ మంత్రి పండిత పంత్ గౌరవార్థమూ హైదరాబాదు, కిందరాబాదు నగర పౌరులు సంఘాలు నిన్న విందు ఏర్పాటు చేసినవి. నగర పౌరుల సంఘాల తరఫున దేశీయాంగశాఖ మంత్రి పండిత పంత్ కు స్వాగత పత్రం సమర్పించారు.

ఆంధ్ర, మదరాసు, మైసూరు, కేరళ రాష్ట్రాల ముఖ్యమంత్రులూ, వ్యాయమూర్తులూ, శాసన సభ్యులూ, నగర పౌరుల సంఘాల అధ్యక్షులు సభకు విచ్చేశారు.

సభికులకు హైదరాబాదు నగర పౌరుల సంఘం అధ్యక్షుడు శ్రీ బి. కిషన్‌లాల్ ఇట్లా స్వాగతం చెప్పారు "చారిత్రకమైన ఈ సమావేశానికు నగర పౌరుల సంఘాల తరఫున మీ అందరికీ స్వాగతం చెప్పడం మా అదృష్టమని భావిస్తున్నాము. రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ తీరువాత, దేశీయ వ్యవహారాలశాఖ మంత్రి పండిత పంత్ అధ్యక్షతన దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశం ఇక్కడ జరిగినందున మాకు ఈ అవకాశం లభించింది. అనుకొని ఉన్న మదరాసు, బొంబాయి, మైసూరు, కేరళ రాష్ట్రాలతో ఆంధ్ర ప్రదేశ్ సుఖాసుఖి సంబంధాలున్నవి."

"చాలా క్లిష్ట పరిస్థితులలో సంవత్సరం కిందట రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ జరుగుతున్న సందర్భంలో చాలామంది క్లిష్టపరిస్థితులు అనుగుణంగా మేము ఎట్లా పర్దుబాటు చేసుకొంటామా అని లోకమంతా ఎదురు చూచింది. పునర్ వ్యవస్థీకరణవల్ల ఏవేవో పెద్దపెద్ద అవకతవకలూ, మార్పులూ కష్టపడి రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణను వాయిదా వెయ్యాలని కొందరు రాజకీయ నాయకులు ప్రచారంచేశారు అయితే స్వచ్ఛంగా ఆలోచించి, గట్టి పద్ధతులతో వ్యవహరించిన శ్రీ నెహ్రూ, పండితపంత్ ల నాయకత్వం కారణంగానే ఆసంఘటనను హాయిగా అధిగమించగలిగాము. దేశ శ్రేయస్సు దృష్ట్యా చిన్నచిన్న ప్రయోజనాలను త్యజించి అందరూ విస్మరించి, ఉద్రేక స్వభావాలనూ, ఆందోళనలనూ పర్దుబాటు చేయడంలో సహాయపడ్డారు"

"రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ తీరువాత జరిగిన సంఘటన లన్నింటినీ ఈ నాడు సింహావలోకనంచేస్తే మనం సాధించిన విజయాలను చూచి గర్వపడుతున్నాము. పోవలిసిన సమాజ వ్యవస్థ ప్రాతిపదికగా నగరహిత సమాజాన్ని రూపొందించే ఆశయాన్ని సాధించేందుకు దృఢ సంకల్పంతో పని చేయగలమని ప్రపంచానికి తమం విదితం చేశాము. అవసర ద్వేషాలకు అవకాశం లేకుండా భాషా సమస్యలలో చాలాభాగం ఈనాడు పరిష్కారమైనవి. క్లిష్ట సమస్యల పరిష్కారానికి తగిన వాతావరణం హైదరాబాదులో ఎప్పుడూ ఉంటుంది. వివిధ సంస్కృతులు కలయికకు హైదరాబాదు, కిందరాబాదు నగరాలు కూడలి స్థానాలు. అందువల్ల మీ దృష్టిలో వున్న మా రాష్ట్రాలకు సంబంధించిన సమస్యలన్నీ సరళంగా, సత్వరంగా పరిష్కారం కాగలవని ఆశిస్తున్నాము"

"దక్షిణాది రాష్ట్రాలన్నింటికీ సంబంధించిన సమస్యలన్నింటినీ సరళంగా పరిష్కరించడానికి ఈ రాష్ట్రాలన్నింటినీ ఒకదానికొకటి సన్నిహితంచేసే ఉద్దేశ్యంతో ప్రాంతీయ మండలిని ఏర్పాటు చేయడం చాలా సమంజసంగా ఉన్నది. రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ చట్టం ప్రకారం అయిదు ప్రాంతీయ మండలులను ఏర్పాటు చేయడంద్వారా పర్దార్ వల్లభభాయ్ పటేల్ జాయకత్వాన ప్రారంభమైన-దేశాన్ని సమైక్యం చేసే కృషి ఇంకా కొంతి ఫలించింది"

రంగురంగుల పూలదండ

పౌర సన్మానానికి పండిత పంత్ ఇట్లా సమాధానం చెప్పారు: "ఆతిథ్యానికి హైదరాబాదు నగర పౌరులకు కృతజ్ఞుడనై వున్నాను. ఇక్కడికి వచ్చే అతిథులకు ఇక్కడినుంచి తిరిగి వెళ్ళాలనిపించదు. మనదేశం గొప్పది; భాషలలోనూ, ఆచార సంప్రదాయాలలోనూ తేడా లున్నవి. రంగురంగుల పూలదండ మాదిరిగా మనదేశం వున్నది. యావద్భారతదేశం అభ్యున్నతికి కృషి చేయడం అన్ని ప్రాంతాలలోని వారి విధ్యుక్తధర్మం"

"మేము వేరు—అనే భావాన్ని

(రేపటి పుటలో చూడుడు)

విద్యుచ్ఛక్తి అభివృద్ధికికూడాసంయుక్త కృషిచేయవచ్చు: పంత్ హితవు

పోలీసు వగైరా, శాఖలను ఉమ్మడి శాఖలుగా ఏర్పాటుచేసుకొనేవిషయం పరిశీలనా యోగ్యం

హైదరాబాదు, సెప్టెంబరు 28: "దక్షిణప్రాంత మండల మంతటికీ కలిపి ఉమ్మడిగా ప్రత్యేక పోలీసుబలగాన్ని ఏర్పాటుచేసే అవకాశాలను పరిశీలించండి. గరిష్ఠ భూమి ప్రమాణాల నిర్ణయానికి అన్ని రాష్ట్రాలకు వినియోగపడే ప్రాతిపదికనూ, మండలంలోని పెద్ద విద్యుచ్ఛక్తి ఉత్పాదక కేంద్రాలన్నింటినీ సమన్వయం చేసేందుకు నిపుణుల సంఘాన్ని ఏర్పాటుచేసే సంగతినీ పరిశీలించండి"అని దక్షిణ ప్రాంత మండలికి దేశీయ వ్యవహారాలశాఖమంత్రి పండిత గోవిందవల్లభపంత్ సలహా చెప్పారు.

దక్షిణ ప్రాంతీయమండలి సమావేశంలో దేశీయవ్యవహారాలశాఖ మంత్రి పండితపంత్ ఇట్లాచెప్పారు: "దక్షిణ ప్రాంతీయమండలి సమావేశానికి మిమ్మల్ని ఆహ్వానించడానికి సంతోషంగా ఉన్నది అన్ని ప్రాంతీయ మండలులు ప్రారంభసమావేశాలు జరిగినవి. ప్రారంభిసమావేశాలలో మే ఆయా మండలులు ఎదుర్కొంటున్న సమస్యలకు సంబంధించిన ప్రధానసమస్యలను నిర్దాక్షిణ్యదృష్టితో పరస్పర సద్భావంతో పరిశీలించినవి. రాష్ట్రాలమధ్య పరస్పర సహకారాన్ని పెంపొందించేవిధంగా ఈ మండలులు పనిచేస్తే సమస్యలు సంతోషించేదేమీ లేదు."

"రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణఅయిన తరువాతి హైదరాబాదులో జరుగుతున్న మండలి మొదటి సమావేశమిదే. ఆంధ్రప్రదేశ్ ఏర్పడినందుకు ఈ రాష్ట్రి ప్రజలకూ, ప్రభుత్వానికీ నా శుభాకాంక్షల నందచేస్తున్నాను."

"లక్షలాది ఆంధ్రుల చిరకాలవాంఛితం నెరవేరడానికి ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు కృషిచేయాలి ఈ రాష్ట్రంలో కావలసినంత వస్తుసంపద, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి వనరులూ, ఖనిజసంపద ఉన్నవి. వీటి సహాయంతో ఇక్కడి ప్రజల ఆర్థికాభ్యున్నతిని సాధించవచ్చు. చారిత్రకమైన హైదరాబాదు నగరం ఆంధ్ర రాజధానియైంది. తమ ప్రభుత్వానికి హైదరాబాదు నగరమే తగిన ప్రధాన కేంద్రమని ఆంధ్రులు ఎల్లప్పుడూ భావిస్తూ వచ్చారు. పెద్ద రాష్ట్రానికి - చాలా వస్తుసంపదగల రాష్ట్రానికి రాజధాని అయినందువల్ల హైదరాబాదు నగరమే ఆర్థికంగా పటిష్ఠం కాగలదు. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటయ్యే సందర్భంలో వివిధ వర్గాలవారూ పరస్పర సద్భావంతో, సర్దుబాటు దృష్టితో ప్రశంసనీయంగా వ్యవహరించారు అందరికీ సంబంధించిన సమస్యల పరిష్కారం సందర్భంలో కూడా పరస్పర సహకార దృష్టితో, సద్భావంతో మండలి సభ్యులు వ్యవహరిస్తారని నమ్ముతున్నాను"

"ఏడో ఒక రూపంలో గత పాలసంవత్సరాలుగా సలుగుతూ వచ్చిన ఆంధ్రమదరాసు పరిహద్దుల వివాదం ఉభయ పక్షాలూ సద్భావంతో వ్యవహరించడంవల్ల ఇప్పుడు పరిష్కార మవుతున్నందుకు సంతోషం. ఇతర సమస్యలనుకూడా ఈ మండలి సక్రమంగా పరిష్కరించగలదన్నదానికి ఇది శుభచిహ్నం"

ఆహార సమస్య

"ఆహార ధాన్యాల సప్లయి, రవాణాలను క్రమబద్ధం చేయడానికి కిందటి పారి ఈ మండలి సమావేశం పూర్తయ్యేదశలో దక్షిణ ఆహార మండలిని ఏర్పాటు చేసిన సంగతి మీకు గుర్తుండి ఉంటుంది. ఆంధ్రలోని మిగులు ప్రాంతాలనుంచి దక్షిణ ఆహార మండలంలోని తరుగు ప్రాంతాలకు బియ్యం సప్లయిచేయడం దక్షిణ ఆహార మండలాన్ని ఏర్పాటు చెయ్యడంలోని ఉద్దేశం - మొత్తంమీద ఈ ప్రాంతాన్నంతటినీ ఆహారధాన్యాల విషయంలో స్వయంసమృద్ధం చేయాలని ఉద్దేశం 1957 జూలైలో చేసిన నిర్ణయాలు సమంజసమైన వేనవి, వాటివల్ల వచ్చిన ఫలితాలనుబట్టి అందరూ అంగీకరిస్తారు. దక్షిణ ఆహారమండలంలోని ప్రాంతాలలో ఆహారధాన్యాల తగ్గుముఖంపట్టినవి. దిగుమతిచేసుకున్న ఆహారధాన్యాలను మండలం అవతలి ప్రాంతాలకు కేంద్రప్రభుత్వం పంపించడానికి వీలయింది ఇటీవలి ధరలధోరణిని పరిశీలించి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో ఆహారధాన్యాల గరిష్ఠధరలను నిర్ణయించారని తెలిసింది. కొన్ని నెలల కిందటి ఆహారధాన్యాల ధరలతంటే ఈ ధరలు చాలా తక్కువ."

"ఆహారధాన్యాల సమస్యను పరిష్కరించేందుకు అందరూ కలసి పనిచేస్తే వచ్చే ఫలితాలను పైవివరించిన సంగతులు వివరిస్తున్నాయి - పరిస్థితిని ఇంకా జాగ్రత్తకనిపెట్టి చూడవలసిన అవసరం ఎంతయినా ఉన్నది."

"ఆంధ్రప్రదేశ్ కాక ఇతర రాష్ట్రాలలో చాలా తక్కువగాఉన్న చివరకు దుకాణాల నిర్వహణలో తమ బాధ్యతలను ఆయారాష్ట్ర ప్రభుత్వాలు వీలైనంతవరకూ తగ్గించుకోవాలి ఆహారధాన్యాల సంపిణీ సూత్రాలంగా జరిపించి, ఇటీవల వచ్చిన ఫలితాలను స్థిరపరిచేందుకు దక్షిణ ప్రాంతీయ మండలిలో సభ్యత్వం గల రాష్ట్రాల ప్రభుత్వాలు శ్రద్ధవహించాలి. ఆహారధాన్యాలను ఎక్కువగా పండించడం మీదనే అభివృద్ధి చాలావరకూ ఆధారపడి ఉంటుందని చెప్పనవసరం లేదు"

భూపరిమితి గరిష్ఠ ప్రమాణం

"భూసంస్కరణల సమస్య సందర్భంలో ప్రాముఖ్యంగల గరిష్ఠ భూపరిమితి ప్రమాణం - అంశాన్ని పరిశీలించవలసినదిగా దక్షిణప్రాంతీయ మండలిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరింది. ఇటీవల జరిగిన సమావేశంలో జాతీయాభివృద్ధి మండలి ఈ సమస్యను పరిశీలించిన సంగతి మీకు తెలిసినదే. ఈ సమస్యపై సాధ్యమైనంత త్వరలో ఒక నిర్ణయం చెయ్యాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆరుర్రాపడుతోంది. ఈ ఉద్దేశంతోనే భూపరిమితి వివరాలను తెలియజేయవలసినదిగా భూస్వాములను కోరడమైనప్పటికీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీచేసింది. మైసూరులోకూడా కౌలుదారీ, వ్యవసాయభూములు చట్టాలు నిషేధకపు ఇటీవల ప్రచురించారు. సాధ్యమైనంత త్వరగా కాపాడాన్ని తీసుకువచ్చే ఉద్దేశంతో. [illegible] సమస్యను అక్కడి ప్రభుత్వం పరిశీలిస్తోంది. అన్ని రాష్ట్రాలలోనూ పరిస్థితులు ఒకేఒకవిధంగా వుండవు. అయితే మరి ఇటువంటి వ్యవహారాలలో వీలైనంత వరకూ అన్ని రాష్ట్రాలలో ఒకేఒక విధమైన పద్ధతి వుండడం వాంఛనీయం. ఇటువంటి పరిస్థితులలో గరిష్ఠభూపరిమితి ఆ పరిమితి విధించవలసిన మరుతులవంటివి జాబితాపై విభిన్నరాష్ట్రాలమధ్య సహకారం వలన జరిగితే ప్రయోజనకరంగా ఉంటుంది."

నీటివనర్ల వినియోగం

"దక్షిణాపథంలోని నీటివనర్లను సక్రమపాయోగంలోకి తీసుకువచ్చే విషయంపై ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు శ్రద్ధవహిస్తున్నవి. పరాంబికులం పాలారు, భీమానదులజలాల వినియోగం సమస్యపై వాటికి సంబంధించిన రాష్ట్రాలమధ్య సహకారచర్చలు జరుగుతున్నవని తెలిసింది. మదరాసు రాష్ట్ర ప్రభుత్వం నూనపై కృష్ణా గోదావరి జలాలను ఇంకా బాగా వినియోగంలోకి తెచ్చే అంశాన్నికూడా మండలి చర్చనీయాంశాలలో చేర్చారు. ఈ సమస్యను మొదటిసమావేశంలో కొంత పరిశీలించాము"

"ప్రస్తుత ఆర్థిక పరిస్థితి దృష్ట్యానూ, రెండవ పంచవర్ష ప్రణాళిక ఖర్చుల దృష్ట్యానూ కొత్తగా పెద్ద పథకాలేమీ ప్రారంభించడం సాధ్యంకాకపోవచ్చు అయినా కృష్ణా, గోదావరి జలాలనుగూర్చి వివరంగా సమగ్రంగా పరిశీలించితే పరిస్థితిఇంకాకొంచెం విశదమవుతుంది అంతేకాక ఈ నదులనీటిని ఇంకా బాగా—వీలైనంత బాగా వినియోగంలోకి తీసుకురావడానికి శ్రద్ధవహించాలనే సమస్య ప్రణాళికను అమలు జరిపే కృషికి కూడా దోహదమివ్వవచ్చు"

"ఆయా ప్రాంతాల అవసరాలకు తగ్గటుపక్రమంగా విద్యుచ్ఛక్తిని సాధించుకుంటడానికి వీలుగా ఆయా మండలాలకు నిపుణుల సంఘాలను ఏర్పాటుచేసి, ఆయా ప్రాంతాలలోని విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేంద్రాలను వీలైనంతి ఎక్కువగా—సక్రమపాయోగంలోకి తీసుకు వచ్చేపని వాటికి ఒప్పగించవలసినదిగా కేంద్ర నీటిపారుదల-విద్యుచ్ఛక్తిశాఖ సూచించింది. పట్టణాలలోనే కాక గ్రామాలలో కూడా విద్యుచ్ఛక్తి అవసరం రెండుపైన ఈరోజులలో—కుటీర పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి అవసరమైన యీ రోజులలో పైనవివరించిన యేర్పాటు ప్రాముఖ్యాన్ని చేరే వివరించవలసిన అవసరం లేదు"

"దక్షిణ ప్రాంతీయ మండలంలోని రాష్ట్రాలలో—వారిని ఏయే సమస్యలు ఎవిధంగా వినియోగించుకోవాలనే సమస్య పరిశీలనకు సంఘాన్ని నియమిం

(రేపటి పుటలో చూడుడు)

అల్పసంఖ్యాక భాషావర్గాల రక్షణల అమలుకు సంఘం

దక్షిణ ప్రాంతీయమండలి నిర్ణయాలు

హైదరాబాదు, సెప్టెంబరు 28: అల్పసంఖ్యాక భాషా వర్గాల రక్షణకు అనుబంధపత్రంలో చేసిన నిర్ణయాలను అమలు జరిపేందుకు నలుగురు సభ్యుల సంఘాన్ని దక్షిణ ప్రాంతీయ మండలి ఏర్పాటుచేసింది.

దేశీయాంగ వ్యవహారాలశాఖమంత్రి పండిత గోవిందవల్లభపంత్ అధ్యక్షతన దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశం నేడిక్కడ మూడు గంటలసేపు జరిగింది ఆంధ్ర ప్రదేశ్, మదరాసు, మైసూరు, కేరళ రాష్ట్రాలకు సంబంధించిన సమస్యలను చర్చించారు. ఈ సమావేశం చేసిన సూచనలను పరిశీలించి అమలు జరపడానికి సంఘాలను ఏర్పాటు చేశారు.

అల్పసంఖ్యాక భాషావర్గాల రక్షణల అనుబంధ పత్రంలోని నిర్ణయాలను అమలు జరిపేందుకు ఏర్పాటు చేసిన సంఘంలో మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప, కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎమ్. ఎస్. నంబూద్రిపాద్, ఆంధ్రప్రదేశ్ రెవెన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావు, మదరాసు ఆర్థిక మంత్రి శ్రీ కె.సుబ్రహ్మణ్యం సభ్యులు. ఈ సంఘానికి శ్రీ సుబ్రహ్మణ్యం సమావేశకర్తగా వ్యవహరిస్తారు. అవసరమైనప్పుడల్లా ఈ సంఘం సమావేశాలతో అల్పసంఖ్యాకభాషావర్గాల కమీషనరు శ్రీ బి. మాలిక్ సహకరిస్తారు.

విద్యుచ్ఛక్తి సప్లయి సమన్వయం

ఈ కాలపు రాష్ట్రాలలోని విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి వినియోగపడే వనరులను సమన్వయ పద్ధతిలో అభివృద్ధిచేసేవిధానాన్ని ఒక సంఘం పరిశీలించాలని నిర్ణయించారు. ఆ సంఘంలో ఈ క్రింది సభ్యులుంటారు: కేంద్ర జలవిద్యుచ్ఛక్తి సంఘం ప్రతినిధులలో ఒకరు, కేంద్ర ప్రభుత్వ వాణిజ్య, పరిశ్రమలశాఖ(అభివృద్ధి విభాగం) ప్రతినిధులలో ఒకరు, ఆ యా రాష్ట్రాల విద్యుచ్ఛక్తిశాఖ ప్రధాన ఇంజనీర్లు, లేదా ఆయా రాష్ట్రాల విద్యుచ్ఛక్తిమండలులు, ఆయా రాష్ట్రాల అభివృద్ధిశాఖల కమీషనర్లు, దక్షిణ ప్రాంతీయమండలి సహాయ కార్యదర్శి ఈ సంఘసభ్యుడుగానూ, కార్యదర్శిగానూ వ్యవహరిస్తారు

దక్షిణాది రాష్ట్రాలన్నింటికీ కలిపి ఉమ్మడిగా ప్రత్యేక పోలీసుబలగాన్ని ఏర్పాటు చేసే పథకాన్ని పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ సంఘం పరిశీలిస్తుంది ఆసంఘం తయారుచేసే నివేదికను వచ్చే సమావేశంలో దక్షిణప్రాంతీయ మండలి పరిశీలిస్తుంది

ఏయే రాష్ట్రంలో ఎంతెంతమంది ఉద్యోగులున్నారుకి వారిని ఎట్లాప్రణాళికలకు వినియోగించుకోవాలనే వ్యవహారానికి సంబంధించిన వివరాల పరిశీలనకు ఏర్పాటు చేయదలచిన సంఘాలకు తమతమ ప్రతినిధులను ఆయా రాష్ట్రాలు సూచించాలి. ఆ సభ్యుల వివరాలిచ్చి: (1) శ్రీ వి. కె. రావు—ఆంధ్రప్రదేశ్ (2) శ్రీ కె. ఐ. జాకబ్—కేరళ (3) శ్రీ కే వి. గోపాలస్వామి మదరాసు (4) శ్రీ కే. శాలసుబ్రహ్మణ్యం—మైసూరు. ఈ సంఘానికి దక్షిణ ప్రాంతీయ మండలి సహాయకార్యదర్శి సమావేశకర్తగా వ్యవహరిస్తారు.

కృష్ణా, గోదావరి జలాల వినియోగం

కృష్ణా గోదావరీ జలాలను మదరాసు రాష్ట్రానికి సప్లయిచేసే పథకంపై ప్రాథమిక నివేదికను తయారుచేయాలనిపించగా ప్రధాన ఇంజనీరు శ్రీ ఎల్. వెంకటకృష్ణయ్యర్‌ను కోరుతామని దక్షిణ ప్రాంతీయ మండలికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి తెలియజేశారు. వచ్చే దక్షిణప్రాంతీయమండలి సమావేశంనాటికి ఆ నివేదిక తయారవుతుందని ఆశిస్తోంటున్నారు.

ఉద్యోగుల వేతనాలను ముఖ్యంగా థాట్‌గ్రేడెడ్ ఉద్యోగులూ, గ్రామోద్యోగుల వేతనాలను ఎక్కువచేసే సమస్యను పాలుగురాష్ట్రాల ముఖ్యమంత్రులూ ఇష్టాగోష్ఠిగా చర్చించాలని నిర్ణయించారు. తమతమ రాష్ట్రాలలోగరిష్ఠ భూపరిమితి నిర్ణయాల వ్యవహారానికి సంబంధించిన ప్రతిపాదనలను ఎప్పటికప్పుడు ఈ పాలుగురాష్ట్రాల ముఖ్యమంత్రులూ ఒకరికొకరు తెలియజేసుకుంటారు.

చివరి సమావేశానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, మదరాసు ముఖ్యమంత్రి శ్రీ కే. కామరాజ్, కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎమ్. ఎస్ నంబూద్రిపాద్, మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప, ఆంధ్రప్రదేశ్ ఆంతరంగిక వ్యవహారాల మంత్రి శ్రీ కే. వి. రంగారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావు, మదరాసు ఆంతరంగిక వ్యవహారాలమంత్రి శ్రీ ఎమ్. భక్తవత్సలం, మదరాసు ఆర్థికమంత్రి శ్రీ కె. సుబ్రహ్మణ్యం, కేరళ ఆర్థికమంత్రి శ్రీ అచ్యుతమీనన్, మైసూరు పబ్లిక్ వర్క్స్‌మంత్రి శ్రీ హెచ్. కే వీరన్న గౌడ హాజరయినారు.

దక్షిణ ప్రాంతీయమండలి మూడవ సమావేశం డిసెంబరు ఆఖరున బహుశా 28 వ తేదీన తిరువనంతపురంలో జరుగుతుంది దేశీయవ్యవహారాలశాఖ మంత్రి పండితి పంత్ అధ్యక్షతనహిస్తారు.

అగ్రరాజ్యాల అధిపతుల సమావేశం

రష్యా ప్రతిపాదనపట్ల బ్రిటన్ వైముఖ్యం

లండన్, సెప్టెంబరు 28 నిరాయుధీకరణం గురించి రాయబారాల నెరపడానికి అగ్రరాజ్యాల అధిపతులు సమావేశం కావాలంటూ రష్యా చేసిన ప్రతిపాదనపట్ల బ్రిటన్ సుముఖంగాలేదని ఇక్కడి అధికార వర్గాలవారు చెబుతున్నారు బోవియెట్ ఉప విదేశాంగ మంత్రి శ్రీ వసీలీ పస్ కెట్రోవ్ విన్న న్యూయార్కులో జరిగిన రాజకీయ సమావేశంలో ప్రసంగిస్తూ అధికారమైన సమావేశం ఏర్పాటుచేయడం అవసరమని సూచించారు.

నిరాయుధీకరణ విషయంలో క్రింది స్థాయిలో జరిగిన రాయబారాలలో ప్రతిష్టంభన ఏర్పడడానికి రష్యా కారణమనీ, దానిమీదినుంచి దృష్టిమరల్చడానికిగాను రష్యా చాలా పర్యాయాలు అధిపతుల సమావేశం జరగాలనే ప్రతిపాదన చేసినదనికూడా ఇక్కడి అధికార వర్గాలవారు చెప్పారు.

అమెరికాలో మరొక అణ్వాస్త్ర పరీక్ష

అణ్వస్త్ర పరీక్షాకేంద్రం (నెవాడా) సెప్టెంబరు 28 - అమెరికా ప్రభుత్వ అధికారులు నేడు ఇక్కడ మరొక అణ్వస్త్రం ప్రయోగించారు. ప్రస్తుత అణ్వస్త్ర పరీక్షా కార్యక్రమంలో ప్రేల్చిన 28 వ అణుబాంబు ఇది.

మరొక అణుబాంబు ప్రేల్చడంతో ఈ పరీక్షా కార్యక్రమం సమాప్తం అవుతుందని తెలుస్తున్నది.

ఈ రోజు ప్రేల్చిన అణుబాంబు 20,000 టన్నుల టి ఎన్. టి. శక్తి కలిగినది. దానిని 1500 అడుగుల ఎత్తున 'టెలూన్' నుంచి ప్రేల్చడం జరిగినది.

చైనాచే గత ఐదేళ్లలో 1230 నౌకల నిర్మాణం

హాంకాంగ్, సెప్టెంబరు 28. చైనా గత ఐదేళ్లలో కాలంలో వివిధ రకాలకు చెందిన 1280 నౌకలను నిర్మించిందని, నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది పిటి బరువు రెండు లక్షల టన్నులు.

సిబ్బందికి అదనపు కరవుభత్యం

ఏప్రిల్‌నుంచీ ఇవ్వాలని నిర్ణయం

రాజమండ్రి, సెప్టెంబరు 27: పురపాలక సంఘం నిన్న శ్రీ పోతుల వీరభద్రరావు అధ్యక్షతన సమావేశమై కరవుభత్యం పుచ్చుకునే సిబ్బందికి అందరకు రు 6 అదనంగా ఇవ్వాలని నిర్ణయించారు. గత ఏప్రిల్ నుంచి ఇది పర్తింపజేశారు

ఇందుకు 1957-58 ఆయ వ్యయపట్టి అంచనాలను మార్చవలసి వస్తుంది. హైదరాబాదులో పురపాలక సంఘాల అధ్యక్షుల సంఘభవనానికి రు 1000 విరాళం ఇవ్వనిశ్చయించారు.

కూరగాయల మార్కెట్ అభివృద్ధికి అవసరమైన ప్రక్క నివున్న భవనాలను స్వాధీనంచేసుకోవాలని తీర్మానించారు.

పడవ ప్రమాదం విచారణ: అక్టోబరు 9 వాయిదా

భద్రాచలం, సెప్టెంబరు 28. గోదావరి పడవ ప్రమాదం సందర్భంలో ముద్దాయిలుగా విచారణలో వున్న 7 గురు తాము ఏనేరము చేయలేదని నేడు సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు ఎదుట వాదించారు

నేరారోపణల తిరువాత సాక్షులను విచారించడం అక్టోబరు 9 తేదీ జరుగుతుంది.

పంచబాణ కల్ప
సువర్ణమిశ్రమము. నిస్సత్తువ, బరువులబలహీనత, దడ, బ్లడ్ ప్రజర్, జాతర క్తము, ఆయాసము, రుధుకేసాళు మొదలగు అన్ని వ్యాధులను హరించును. రక్త వృద్ధిని, గుండెకు బలమును యిచ్చును. మూత్ర రోగములను హరించును ఆయుర్వేద పద్ధతులపై శాస్త్రీయముగా తయారుకొనబడి 20 రోజుల కుండు 40 పొట్లములు. రు. 15-0-0; వి. పి. 1-0-0.
ఇండియన్ మెడిసన్ హౌస్, విజయవాడ-2, ఫోన్ : 818

సిద్ధమకరధ్వజము
నరములకు పటుత్వము కందర్పుడు బలమునిచ్చును
స్వర్ణక్షవ్యాదరసము
చిరకాలాబీర్యములను పోగొట్టును
వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము
చింతలపూడి, ఆలమూరుపోస్టు, పశ్చిమగోదావరిజిల్లా
ముద్రాన్ పబ్లిక్: 2,రత్నన్ బజార్
ఆంధ్రదేశమంతటా బ్రాంచులు, ఏజన్సీలు కలవు.

కాంగ్రెసువారు దేశంకోసం పనిచేయాలి

అప్రతిష్ఠాకరమైన పనులను నివారించాలని పంత్ హితవు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 29: "స్వాతంత్ర్య సాధనతో కాంగ్రెసువాదుల బాధ్యతలు తీరిపోలేదు. అజ్ఞానం, దారిద్ర్యం, నిర్మూలించి పెద్దఎత్తున దేశ పునర్నిర్మాణం జరగడానికి ప్రజల దృష్టిని నిర్మాణకార్యక్రమాలవైపు మళ్ళించడంలో నిమగ్నులు కావాలి. దేశానికి అప్రతిష్ఠ తీసుకురాగల రామనాథపురం కల్లోలాలవంటివి తిరిగి జరగకుండా మహాత్ముని సందేశాలను ప్రజలకు బోధించాలి"అని దేశీయాంగశాఖమంత్రి శ్రీ గోవిందవల్లభపంత్ నేడు గాంధీ భవనంలో కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో హితవు చెప్పారు.

2 కేలమంది కార్యకర్తలు వచ్చారు. మద్రాసు, ఆంధ్ర ముఖ్యమంత్రులు, శ్రీ కామరాజు, శ్రీ పట్టాభి సీతారామయ్య, శ్రీ పల్లెల్లి హనుమంతరావు, మంత్రులు కళా వెంకట్రావు, కె. వి. నరసింగరావు, రంగారెడ్డి, పట్టాభి రామారావు, తిమ్మారెడ్డి, వి. వి. రాజు, యం. నరసింగరావు గారులు సమావేశంలో పాలొన్నారు

జనాబ్ మీర్ అహ్మద్ అలీ ఖాన్ వ్యాగతిమిస్తూ జమ్ము - కాశ్మీర్ ప్రజలకు న్యాయం చేకూర్చడంలో భారతప్రభుత్వం చేస్తున్న కృషికి ఆంధ్ర ప్రజలు అండగా వున్నారన్నారు శ్రీ పంత్ జాతీయోద్యమంలో సహించిన ప్రముఖపాత్రను, అతిత్వాత దేశానికిచేస్తున్న సేవను ప్రస్తుతించారు. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణపట్ల చూపిన ప్రతిభావిశేషాలను కొనియాడారు

శ్రీ పంత్ ప్రసంగిస్తూ ఇలా అన్నారు.

"స్వాతంత్ర్యం రావడంతో ప్రజల బాధ్యతలు పెరిగాయి. ఓట్లు వేయడంతో అవి తీరవు. దేశం నిరంతరం పాటుపడుతున్న అభివృద్ధి నిగమనిస్తూ ఉండాలి మూతిభ్రమిక్కి ఏవిధంగా సేవచేద్దామా అన్న ప్రగాఢమైన కాంక్ష వుండాలి. దేశాన్ని రక్షించుకోవాలంటే ప్రజలలో ఐకమత్యం అవసరం. ఇది లేనందువలనే బ్రిటిష్‌వారు అన్నిసంవత్సరాలు ఇక్కడ నిలవగలిగారు. కాని మహాత్ముని నాయకత్వాన ప్రజలు ఒక్కటై నిలబడగానే వారు మనవిన్ని వదిలివెళ్ళక తప్పలేదు."

"మనలో అనేక మతాలవారు, తెగలవారు వున్నారు. అయినా అందరికీ ఏకంచేయగల బంధం వున్నది. కనుక ఒక మాట అనుకుని కలసికట్టుగా చేస్తే ఆ బంధం బలపడుతుంది."

"మనకు పెద్దవస్తు భాండాగారాలు లేకపోవచ్చు. సైనికంగా అంతే బలవంతులం కాకపోవచ్చు కాని మనోనిర్భర

ఆఫీస్ ఆఫ్ రిజిస్ట్రార్ ఆఫ్ అండ్ ఆడిట్ ఆఫ్ ఇండియా

ఆడిట్ డిపార్టుమెంటుకు పనికి సంబంధించి ఆర్కాట్టు పట్టణములో ఆప్రంటీసులుగా పనిచేయుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి. అభ్యర్థులు (ఎ) భారతపౌరులుగా నుండవలెను (బి) కిక్కింపాటుకు (సి) లేక నేపాల్ లేక భూటానుగను-లేక బ్రిటిష్ ఇండియాలోని ఫ్రెంచి స్థావరములు పౌరులుగా నుండవలెను. (డి) ఇండియాకు వెంకి పాకిస్థాన్‌మండి ఇండియాలో స్థిరనివాసం ఏర్పరచుకొన తరలి వచ్చినవాడుగా నుండవలెను (ఇ) (డి) కాటగరీలవారు భారత ప్రభుత్వం తమకు ఇచ్చిన అర్హతాపత్రములను దాఖలు చేయవలెను మరియు (డి) కాటగరీకి చెందినవారి విషయములో వారి యోగ్యతకు ఒక సంకేతం పైన పొందిగింపబడుట వారు తులోగా భారత పౌరసత్వము అంగీకరించు విషయముపై ఆధారపడియుండును. కాలిల మొత్తము ఉద్యోగాలు 100. వాటిలో 27 షెడ్యూలు కులములకు, 14 షెడ్యూలు ట్రైబులకు తగిన అభ్యర్థులు లభ్యమైనచో రిజర్వు చేయబడినవి, ట్రైనింగు విజయవంతముగా ముగించిన పిమ్మట ఆప్రంటీసు ఉద్యోగమునకు ఫైనల్‌గా నిర్ణయింపబడిన పిదప తాను భారతదేశములోని ఏ ఆడిట్ అండ్ అకౌంట్సు ఆఫీసులోనైన పనిచేయవలసి యుండును. ఈ విభాగపనకు అంగీకరించలేని అభ్యర్థి లేదో ఒక నిర్ణీత ఆఫీసులో పనిచేయుదలచినచో సదరు ఆఫీసుకు యా శిక్షణ దరఖాస్తు చేయవలెను. అట్టి దరఖాస్తులలో కూడిన అభ్యర్థులు గొప్ప అసాధారణమైన అర్హతలు కలిగి యున్నచో వారు కోరిన ప్రదేశములలో నియమింపబడుటకు అలోచింప అగును.

దరఖాస్తు కారులు అన్నింటిలోనూ మంచి విద్యార్థులు కలిగియుండిన గ్రాడ్యుయేటు అయియుండవలెను. బి. కామ్, ఎమ్. కామ్ గ్రాడ్యుయేట్లు, చార్టర్డు అకౌంటెంట్లు లేక కాస్ట్ అండ్ వర్క్స్ అకౌంటెంట్లు (ఎ. సి. డబ్ల్యు. ఎ. ఇంగ్లండు & ఎ. ఐ. సి. డబ్ల్యు. ఎ. ఇండియా) కూడ దరఖాస్తు చేయవచ్చును. ఐ ఎ ఎస్. కంటెస్టు పోటీ పరీక్షకుగాని, ఇతర ఎలైడ్ కెంటాల్ సర్వీసు పోటీ పరీక్షలకు మంచి విద్యార్థులతో పోటీపడి ఇంటర్వ్యూకు పిలవబడి మంచి తేర్పరితనము చూపించిన అభ్యర్థులు పదరు ఉద్యోగమునకు ఎన్నిక కాపోయినప్పటికి అట్టివారికి ప్రాముఖ్య మీయబడును.

1-8-57 తేదీకి 18 సంవత్సరాల పరిమితి 25 సం॥ లు. షెడ్యూలు కులములకు తెగలకు 30 సం॥ లు దిన్ పేరు చేయబడిన వారికి 28 సం॥ లు రిజర్వుడు కాబడిన వార్డర్లు, కాపు అండ్ వర్కు అకౌంటెంటులకు 29 సం॥ లు. అసాధారణమైన అర్హతలు కలిగిన అభ్యర్థులకు 18సిక్ష మరియు పరిమితి 2 సం॥ ల వరకు సడలింపబడును. షెడ్యూలు కులములకుగాని, తెగకుచెందిన అభ్యర్థి జిల్లా మేజిస్ట్రేటుగాని, లేక అతని తల్లిదండ్రులు నివసించు ప్రదేశమునకు సంబంధించిన సబ్ డివిజనల్ ఆఫీసరు గాని పదరు అభ్యర్థి షెడ్యూలు కులమనుగాని, తెగనుగాని వివరించుచూ) పొందిన సర్టిఫికెట్ సంపరలేను. దిన్ పేరు కాబడి మరియు ప్రమాణము పదలించబడగోరు అభ్యర్థి కూడ నిర్ణీతపారమాయా రెవ్యూలీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ సంపరలేను.

ఎన్నుకొనబడిన అప్రంటీసుకు నెలకు రు 150/- ల మరియు రూలు ప్రకారం తాయవలసిన కూమాలు అలవెన్సులు తాయబడును. అతడు 2 సం॥ లు ట్రైనింగుపొందితే, అధమము 4½ సం॥ ల లోగా ఎస్, ఎం ఎస్ పరీక్షలోని I, II భాగముల డిపార్టుమెంటల్ పరీక్షలలో ఉత్తీర్ణుడు కావలెను అట్లు కానిచో అతను ఉద్యోగమునుండి తీసివేయబడును. అప్రంటీసు పని తృప్తికరముగా ముగించి, నిర్ణీత డిపార్టుమెంటల్ పరీక్షలలో ఉత్తీర్ణుడైనచో అతడు ప్రాదేశమునపై పదారి పేటు అకౌంట్సు సర్వీసుకు రు 200-15-380-ఇబి-20-500 స్కేలుపైనియమింపబడును. ఒక సంవత్సరము ప్రాదేశమను ముగించి ప్రవర్తన, పనితనము అన్ని విధముల సంతృప్తిగా నున్నచో ప్రాదేశమను మొదలైన లేదనుండి పదరు అభ్యర్థి కన్‌ఫర్మ్ చేయబడును

ఈ దినుక మదవారించిన వివరములతో దరఖాస్తులను పంపుచూ జాబితాతో పాటు, అభ్యర్థికి బంధువులుకాని గెజిటెడ్ ఆఫీసర్లుగాని, మేజిస్ట్రేటుగాని ఇచ్చిన గుణమునకు సంబంధించిన రెండు యోగ్యతాపత్రములు జతపరచవలెను. పదరు దరఖాస్తులు 30-11-57 తేదీలోగా కాంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీ వారి కార్యాలయమునకు చేరవలెను. ఈ తేదీ తరువాత వచ్చిన దరఖాస్తులు పరిశీలింపబడవు.

1 పూర్తిపేరు (విడిపిక్షరములలో)
2 తండ్రిపేరు, వృత్తి
3. పూర్తిచిరునామా (అప్పుడప్పుడు కలుగు మార్పులు జాగ్రత్తగా తెలియచేయవలెను)
4 జేమశాలిటీ, మతము, భాష.
5. (ఎ) షెడ్యూలు కులములా? షెడ్యూలు తెగకు చెందినవారా? అట్లయిన జిల్లా మేజిస్ట్రేటు గాని, సబ్ డివిజనల్ ఆఫీసరుగాని ఇచ్చిన సర్టిఫికెట్ తో పదరుకులను వివరములు కూడ తెలియపర్చవలెను.

(బి) మీరు పాకిస్థాన్ నుండి దిన్ పేరు కాబడిన రెఫ్యూజీ రెజిస్ట్రేషను నంబరు మరియు రూలు ప్రకారం తాయవలసిన మ

పతివ్రతా ధర్మం ఏమిటి?

స్త్రీలకు వినోబాజీ సలహా

మైసూరు, సెప్టెంబరు 27 : ఆచార్య వినోబా ఇవ్వాళ ప్రార్థనానంతర సమావేశంలో స్త్రీలకు పతివ్రతా లక్షణం ఏమిటో చెప్పారు.

సమాగర్గంలో వుండే పురుషులను అనుసరించటమే పతివ్రత ధర్మం కాని భర్తను గుడిగా అనుసరించటం కాదని వినోబాజీ చెప్పారు.

"స్త్రీలు, పురుషులు తమకు ఇచ్చే గౌరవాలు, బహుమతులను ఆధిపత్యాలుగా కాక తమని బాలురు గోడలమధ్య బంధించేందుకు చేసిన సంకెళ్ళుగా భావించాలి ఆ సంకెళ్లనుండి స్త్రీలు బయటపడితే తప్ప సంఘంలో శాంతి ఏర్పడదు స్త్రీలు గృహనిర్వహణ బాధ్యతను బాగా నిర్వహిస్తున్నారు కాని పురుషులు ప్రపంచంలో వివిధ జాతులమధ్య శాంతి, సౌభ్రాతృత్వాలను నెలకొల్పలేకుండా వున్నారు. పురుషులు కొన్ని ఏళ్లుగా యుద్ధాలకు బారితీస్తున్నారు ఈ నాడు తృతీయ మహాసంగ్రామం ఏ క్షణంలోనైనా రావచ్చు ప్రపంచ పంక్షోభానికి, అశాంతికి మొగవాళ్ళే కారణం కనుక సంఘంలో శాంతి స్థాపనకు స్త్రీలు పూనుకోవాలి" అని ఆచార్య వినోబాభావే అన్నారు.

పంచాయితీల అధికారాలు

శ్రీనగర్ సభలో చర్చ

శ్రీనగర్, సెప్టెంబరు 27. పంచాయితీ ఎన్నికలు, అధికారాలనుగురించి జమ్మూ పరిపాలనశాఖ కేంద్రమండలి నేడు చర్చించింది. పంచాయితీ ఎన్నికలనుగురించికూడా వీరు పరిశీలించారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, బీహార్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, ఒరిస్సా రాష్ట్రాల ప్రతినిధులు ఈరోజు జరిగిన చర్చలలో పాల్గొన్నారు. పాంథ్ కార్యోదయ పాథనలో ప్రజాసహకార అభ్యర్థకతను గురించి కొంతమంది ప్రస్తావించారు.

జాతీయ వికాస, జాతీయ విస్తరణ పథకాల పరిశీలక సంఘాధ్యక్షుడు శ్రీ బల్వంత్ రాయ్ మెహతా ప్రజాస్వామ్య వికేంద్రీకరణను గురించి ఒక నివేదికను సమర్పించారు. గ్రామీణాభివృద్ధికి వికేంద్రీకరణ అవసరమనీ, గ్రామ పంచాయితీలనుండి పరోక్ష ఎన్నికలద్వారా బ్లాక్ పంచాయితీలను ఏర్పాటుచేయాలనీ, ఇవి విద్యాపాటు అమలులో ఉంచాలనీ, వీటిని తృతీయ ప్రణాళికకాలంలో ఏర్పాటుచేయాలనీ ఆయన సూచించారు.

బహుశా ఈ మండలి సమావేశం రేపటితో పూర్తి కాకుంది.

అమ్మకము

264 ఎఫ్ తండవ చెట్లు, యితర చెట్లు అమ్మకమునకు గలవు. 12-10-57 ముందుగా ఆఫర్లు పంపవలెను. చెట్లను పరుకుటకు ముందు డబ్బు చెల్లించవలెను ఆఫర్లును తిరువ అడ్రసుకు పంపవలెను. మూ వరింగ్ టెండర్లు, కృష్ణాపల్లి లెప్రాసీ ఆసుపత్రి, కోదూరు, కడపజిల్లా.



పాలిడ్ లేక స్ట్రేనెడ్ వీర్ లాగి కండక్టర్లు, అల్యూమినియం కండక్టర్లు (ఎ. సి. ఎస్. ఆర్. & వైయస్), ఎనామిల్ వైర్స్, ఎన్నీల్లు టీన్డ్ కాపర్ లైనడింగ్ & ఫ్యూజ్ వైర్స్, బి. బి. ఆర్. ఇన్సులేటెడ్ కేబిల్స్ మరియు ఫ్లెక్సిబుల్స్, టి ఆర్ ఎస్. కేబుల్స్, లెడ్ షీత్డ్ కేబుల్స్ నిక్కో తయారుచేయుచున్నది

INDIA'S OWN INDIA'S BEST

ది నేషనల్ ఇన్సులేటెడ్ కేబిల్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్. స్టీవన్‌హౌస్, దర్‌హాపీ స్క్వేర్, కలకత్తా-1.

పంచాయతీల ద్వారా అభివృద్ధి

ఎస్. కె. డే ప్రకటన

తిరువేంద్రం, సెప్టెంబరు 27. సమాజ వికాస కార్యక్రమ నిర్వహణాబాధ్యతను పంచాయతీలకు అప్పగించేవిషయం ఆలోచనలోవున్నట్లు సమాజవికాస మంత్రి శ్రీ ఎస్. కె. డే ఇవ్వాళ ఇక్కడ చెప్పారు.

అయిదురోజులు కేరళలో పర్యటనానంతరం పత్రికా ప్రతినిధులకు "ఇంకా చెప్పదలచుకున్నట్లు" చేయబోతున్నట్లు శ్రీ డే తెలియచేశారు.

"సమాజ వికాస ఖండస్థాయిలో పంచాయతీ మండలిని ఏర్పాటుచేసి అవసరమైన నిబంధనినిచ్చి కార్యక్రమాన్ని వారికి అప్పగించాలని మా ఉద్దేశ్యం. ఇందువలన కార్యక్రమం బాధ్యత ప్రజాప్రతినిధులపైన పడుతుంది. వారి పుత్తిత్వులను పాటించటం ప్రభుత్వ యంత్రాంగపని అవుతుంది. ఈ విషయమై ఇంకా తుదినిర్ణయం జరగకపోయినా ఇట్లాచేయాలని అనుకుంటున్నాం అట్లాగే నిర్ణయం జరుగుతుందని అనుకుంటున్నాను.

వచ్చే నెలనుండి దేశంలకటాను మరో పథకం అమలుజరుగుతుంది. ఈ పథకం క్రింద అనుభవంకలిగిన రైతులు సమాజ వికాస కార్యక్రమాలకు సహాయం నవీన పద్ధతులు సూచించిన పార్లమెంటు సభ్యులతోకూడిన సలహా సంఘం ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నది. వారు సమాజ వికాస కేంద్రాలు జాతీయ విస్తరణ కేంద్రాలను పరిశీలించి ఆడుగునుండి ప్రజా సహకారం సాధించటానికి ఈ కార్యక్రమాన్ని మా చించారు అట్లాగే శాసనసభా సభ్యులతో సలహా సంఘాలను ఏర్పాటుచేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కోరాం.

ఈ చర్యల ఫలితంగా పంచవర్షం ఆరుసాలల్లో ఈ పథకాల నిర్వహణలో ప్రజా ప్రతినిధుల ప్రమేయం ఎక్కువగా కనిపిస్తుంది

అక్టోబరు 2 వ తేదీతో సమాజాభివృద్ధి కార్యక్రమం 21,000 ఖండాలు 260,000 గ్రామాలలో అమలు జరుగుతుంది అంటే గ్రామీణ జనాభాలో సగానికి పైగా ఈ కార్యక్రమంక్రిందకు వస్తారు. ద్వితీయ ప్రణాళికాంతానికి కార్యక్రమం దేశం అంతా అమలులోకి రావాలని మా లక్ష్యం" అని శ్రీ డే అన్నారు.

విశ్వవిద్యాలయాల్లో వైద్య పరిశోధన

వైద్యమండలి సలహా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27 విశ్వవిద్యాలయాలలో వైద్య పరిశోధనా పరుపాయాలను, ఉన్నతవిద్య ఏర్పాటును పరిశీలించేందుకు ఒక సంఘాన్ని వేయవలసిందని భారత వైద్యమండలి కోరింది. దేశంలోని వివిధ వైద్యకళాశాలల్లోను తన ప్రమాణాన్ని రూపొందించేందుకు ఇన్‌స్పెక్టర్లను నియమించాలని ఈ మండలి సిఫార్సు చేసింది

ఈ సమావేశానికి డా॥ సి యస్. పటేల్ అధ్యక్షత వహించారు డాక్టర్ బి సి రాయ్, జీవరాజ్ మెహతా, ఆరోగ్యశాఖ డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ కర్నల్ సి కె లక్ష్మణ్ ప్రభృతులు హాజరయ్యారు. కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని అమలుపరచేందుకు ఒక సంఘాన్ని నెలకొల్పినట్లు ఆరోగ్యశాఖ డైరెక్టర్ జనరల్ తెలిపారని శ్రీ పటేల్ అన్నారు. క్రొత్త శాసనం అమలులోనికి రావడంతో ప్రస్తుతం ఉన్న 1956 భారత వైద్యమండలి శాసనం రద్దు కాకుండనీ, ఇప్పటి మండలిని రద్దుచేసి క్రొత్తమండలి ఏర్పాటుకు వ్యవధి అంతిగా లేకుండా ప్రభుత్వం తన చర్యలు తీసికుంటోందనీ ఆయన అన్నారు.

ఇంగ్లీషును వదలకూడదు

కె యం మున్షీ అభిప్రాయం

సూరత్, సెప్టెంబరు 27 ఇంగ్లీషు భాష స్థాయికి మరోభాష వచ్చే వరకు ఇంగ్లీషును వదలకూడదని ఉత్తరప్రదేశ్ గవర్నరు శ్రీ కె యం మున్షీ చెప్పారు

సూరత్ రోటరీక్లబ్‌లో ఇవ్వాళ మాట్లాడుతూ ఇంగ్లీషును సాధ్యమైనంత శీఘ్రంగా వదిలివేయాలని కోరటం దేశం దౌర్భాగ్యం అనికూడా మున్షీ అన్నారు.

"మనకు ఒకబలహీనత ఏర్పడింది. ఇంగ్లీషు మాట్లాడినా, చేర్చుకున్నా జాతీయత నశిస్తుందనే భయంఏర్పడింది కళాశాలవిద్యార్థులకు సరియైన ఇంగ్లీషు రావటంలేదు ఇంగ్లీషుకు ప్రాధాన్యం లేకుండా చేసినందున విద్యా ప్రమాణం కూడా తగ్గిపోయింది ఈ నాడు దేశంలో ఇంగ్లీషు, సంస్కృతం జాతీయ కళగా నిలబడివున్నారు లండనుపడి ఇంగ్లీషును తీసివేస్తే ప్రాంతీయ తత్వం భాషాతత్వం పెచ్చుపెరిగిపోతుంది ఇల్లాంటి సంకుచితభావాలు దేశానికి అరిష్టం హిందీ అభివృద్ధి కాకుండా ఇంగ్లీషును తీసివేస్తే ప్రమాదాన్ని అల్లావుద్దీన్ ఖిల్జీ దేశాన్ని జయించినట్లు ఏర్పడిన పరిస్థితులను ఆహ్వానించినట్లు అవుతుంది" అని మున్షీ చెప్పారు.

పరిశ్రమలకు ఆర్థికసంస్థ సహాయం

ఆంధ్రకు ఇచ్చిన ధనం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27 : 1956 లో కంటే, 1957 లో పరిశ్రమల ఆర్థిక సహాయ వ్యవస్థ ఆంధ్రప్రదేశ్‌కు బాగా సహాయం చేసిందని, 1956 లో ఆంధ్రప్రదేశ్‌కు పరిశ్రమల అభివృద్ధికి, 1 కోటి 29 లక్షల రూపాయలు ఇచ్చిన అప్పు 1957 నాటికి 2 కోట్ల 61 లక్షల దాకా పెరిగాయని, ఆ వ్యవస్థ అధ్యక్షుడు శ్రీ కే. ఆర్ కే. మీనన్ నేడు ప్రకటించారు.

అయితే ఇతర రాష్ట్రాలకు ఇచ్చిన మొత్తాలతో పోల్చి చూస్తే, ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చింది అంత గొప్పగా ఏమీ కన్పించదు ఇతర రాష్ట్రాలకు ఇచ్చిన మొత్తాలు ఇట్లా వున్నాయి. (1) కేరళ-1956 లో 3 కోట్ల 19 లక్షలు; 1957 లో 4 కోట్ల 28 లక్షలు, (2) పంజాబు-1956లో 2 కోట్ల 1 లక్ష, 1957 లో 2 కోట్ల 66 లక్షలు, (3) యు. పి.-1956లో 2 కోట్ల 96 లక్షలు; 1957 లో 3 కోట్ల 86 లక్షలు.

ఇంతవరకు ఈ వ్యవస్థ కొంచెం సమంతో నడిచినా, ఇకనుంచీ, లాభాలతో, తన కాళ్ళమీద తాను నిలబడగల స్థితిలో పడిందని శ్రీ మీనన్ చెప్పారు. 1956-57 లో ఈ వ్యవస్థకు 11 లక్షల 25 వేలు లాభం వచ్చింది. పెట్టుబడిమీద దివిడెండును చెల్లించగా, తేలిన, నికరమైన లాభం ఇది ఒక్క 1953 లో తప్ప, ఇంతవరకు ఆదినుంచీ, ఈ వ్యవస్థ ప్రభుత్వం సహాయం మీద ఆధారపడుతూనే వచ్చింది

పోతే ఈ సంస్థ పెట్టిన పెట్టుబడులు గూడా ఇప్పుడు బాగా అధికమైనాయి. ఇవి ఇప్పుడు 21 కోట్ల 90 లక్షలుగా వున్నాయి. అందువల్ల ఇకనుంచీ ఈ వ్యవస్థ తనకాళ్ళమీద తాను నిలబడగల్గుతుంది

1956 57 లో సంస్థ మొత్తం 9 కోట్ల 78 లక్షల వ్యాపారం చేసింది 1955-56 లో వ్యాపారం అంతా కలిపి 2 కోట్ల 20 లక్షలు లేదు. ఇప్పుడు ఈ వ్యవస్థకు సహాయం చెయ్యడానికి ప్రభుత్వంగూడా ముందుకు వస్తోంది ఇంతవరకు 15 కోట్ల రూపాయల దాకా సహాయం చేసింది. అందువల్ల 1957-58 లో, అవసరమైతే, 20 కోట్ల దాకా మేము పరిశ్రమలకు సహాయాన్ని సమకూర్చ గల్గుతాము. ఈ సంస్థచేస్తున్న సహాయం పూర్తిగా వ్యక్తి వ్యాపార రంగంలోని పరిశ్రమలకు ఇస్తున్నాము. అందువల్ల ప్రభుత్వం, తమకు తొడ్పడ్డం లేదని, ఈ రంగం వారు అనడంలో అర్థం లేదు. చేసిన సహాయం స్వల్పమే అయినా, అదనులో సహాయం లభించడం చేలిక విషయం కాదు.

1955-56 లో కన్నా, 1956-57లో అప్పు దరఖాస్తులు కొంచెం తక్కువగా వచ్చాయి. 1955-56 లో 27 కోట్ల 70 లక్షల దాకా అప్పులు కావాలంటూ దరఖాస్తులు వచ్చాయి 1956 57 లో 21 కోట్ల 36 లక్షల రూపాయలకే వచ్చాయి ఇందుకు మింజామలే 1955-56 లో 15 కోట్ల 13 లక్షల రూపాయల అప్పులను, 1956-57 లో 11 కోట్ల 91 లక్షల రూపాయల అప్పులను మాత్రం మంజూరు చేశాము విభిన్నద్రవ్యం పరిగ్గా దొరక్కపోవడం వల్ల ఇది ఇట్లా జరిగింది అదిగాక, విదేశాలలో యంత్రాల ధరలు, అధికమైపోవడం గూడా ఇంకో కారణం

ఇచ్చిన అప్పులు, వాటిమీద వడ్డీ సంతృప్తికరంగా వసూలవుతున్నాయి. ఇంతవరకు చెల్లువెయ్యవలసి వున్న వాయిదా ధనం 2 కోట్ల 95 లక్షలకు 2 కోట్ల 55 లక్షలు వసూళ్ళుపడ్డాయి వడ్డీలో కూడా 8 కోట్ల 78 లక్షలు రావలసివుంటే, 8 కోట్ల 54 లక్షలు వసూలు అయింది.

సోదేపూర్ గాజు కర్మాగారానికి ఇచ్చినడబ్బు మాత్రం వచ్చేట్లులేదు దీని దగ్గరనుంచి రావలసినవడ్డీయే 9 రతుల 85 వేలదాకా వుంది. వసూళ్లు పడవలసింది 25 లక్షలదాకా వుంది అయితేమొత్తం వడ్డీలో ఈవడ్డీ 2 75% మాత్రమే మొత్తం వసూళ్లలో ఈ వసూలు 8 4% మాత్రమే.

రాజకీయ సమైక్య కూటాలు

చాలాచెడ్డవని లోహియా భావం

హైదరాబాదు, సెప్టెంబరు 27 రాజకీయ పక్షాలలో ఐక్య కూటాలు ఏర్పడడం చాలా చెటు అని సోషలిస్టుపార్టీ నాయకుడు డా॥ రామ మనోహర లోహియా అన్నారు.

మన దేశంలో రాజకీయాలు పద్ధతిలో పాగాలి అనే విషయంపై అప్పందాన్ని చేసుకునేదుకు అన్ని రాజకీయపక్షాల సమావేశం జరపుకోవడం మంచిదనీ సూచించారు. రాజకీయాలు అసలు విషయాన్ని చర్చకులాగకుండా, పార్టీల పభ్యత్వం, డబ్బు వ్యవహారం, దేశంలో శాంతి భద్రతలు - యీమధ్యలేవ సమస్యలపై పార్టీలు ఎలా పడుచుకోవాలో అప్పందానికి రావాలని అన్నారు.

రాజకీయ కారణాలవల్లనే రామనాథపురం కల్లోలాలు

వేముల కూర్మయ్య వివరణ

మద్రాసు, సెప్టెంబరు 28 : నెల్లూరు జిల్లా అస్పృశ్యతానివారణసమితి ఆంధ్ర హరిజనసేవాసంఘం భారతీయ దళిత జాతులసమితిఇచ్చిన ఆధారాలనుపరించి మాజీ ఆంధ్రమంత్రి శ్రీ వేముల కూర్మయ్య ఇటీవల రామనాథపురం తూర్పు ప్రాంతంలో హరిజనులకు, మరవార్లకు కలిగిన పోట్లాటాల ఫలితంగా ఏర్పడిన కల్లోలపరిస్థితులను పరిశీలించటానికి 26వ తేదీన అక్కడకు వెళ్లారు పరిశీలన అనంతరం వారు ఈ దిగువ ప్రకటన చేశారు

"నేను 26 వ తేదీన రామనాథపురం తాలూకాలో కల్లోలపరిస్థితులను పరిశీలించటానికివెడుతుండగా, ఆదివనిమీద వెడుతున్న భారతీయ దళితజాతులసమితి అధ్యక్షుడు శ్రీ కె. క్రిష్ణార్జున్, మద్రాసు భూదేవమంత్రి శ్రీ బి. పరమేశ్వరన్ కనుపించారు మేము ముగ్గురం కలసి ఆతల్లాలో కల్లోలాలు జరిగిన విదు తాలూకాలలో సుమారు 140 మైళ్ళు పర్యటించి అనేక గ్రామాలను పరిశీలించాము. పార్లమెంటు సభ్యుడు శ్రీ ఆర్యుగంకూడా మావెంట వచ్చారు. వ్యక్తిగతంగా నేను సేకరించిన సమాచారాన్నిబట్టి, ఆ ప్రాంతంలో జరిగిన కల్లోలాలు మతికలహాలు కావని నిశ్చయానికి వచ్చాను. ఈ కలహాలు రాజకీయకారణాలవల్లనే జరిగాయని చెప్పవలసి ఉన్నది. కొందరు స్వార్థపరులైన రాజకీయ నాయకులు తమ రాజకీయ లక్ష్యాలను సాధించే తలంపుతో ఈ కలహాలను ప్రేరేపించారనటంలో సందేహం లేదు. గత ఎన్నికలలోను, ఇటీవల జరిగిన ఉపఎన్నికలలోను, ఆ ప్రాంతంలోని హరిజనులు పార్లమెంటు సభ్యుడు శ్రీ యు ముత్తురామలింగ థేవర్, నియమించిన అభ్యర్థులకు ఓట్లు వేయకుండా కాంగ్రెసు అభ్యర్థులకు బలపరిచారు. ఈ విషయాన్ని మనస్సులో ఉంచుకుని ఆయన, బాయికత్వం క్రింద ఉన్న మరవార్లు, కొంతమంది కాంగ్రెసు సంస్కరణ సంఘ కార్యకర్తలు హరిజనులపై ప్రతీకార చర్యకు దిగి, ఈ మతి కలహాలను ప్రేరేపించారు"

"హరిజనులకు, మరవార్లకు కలహాలు కలుగనున్నాయని పుకార్లు వ్యాపించగానే, రామనాథ పురం జిల్లా కలెక్టరు పరిశీలన నివారణ చర్యలన్నింటినీ తీసుకుని ముందు జాగ్రత్త పడ్డారు. ఈ రెండువర్గాల మధ్య మంచి సంబంధాలు ఏర్పాటు చేసేందుకు కూడా ఆయన పాటు పడారు. ప్రతి గ్రామంలోను శాంతి సంఘాలను ఏర్పాటు చెయ్యాలనే తలంపుతో శాంతిమంది ప్రముఖులకు ఆయన కబురు పంపారు; ఈ నెల 10 వ తేదీన శ్రీ ముత్తు రామలింగ థేవర్ బాయికత్వాన శాంతిమంది మరవార్లు, కె॥ శే॥ శ్రీ ఇమాన్యుయల్ సేఖర్ నాయకత్వాన శాంతిమంది హరిజనులు కలికరు ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరు అయ్యారు. శ్రీ ఇమాన్యుయల్ సేఖర్ హరిజనుల తరఫున తమతో పరిపూర్ణముగా వచ్చి సమావేశంలో పాల్గొనటం మరవార్లు సహించలేక పోయారు. ఈ అసహనం వల్లనే శ్రీ ఇమాన్యుయల్ సేఖరను ఆ మరుసటి రోజే (11వ తేదీన) హత్య చేయటం జరిగింది ఈ హత్యవలనే ప్రస్తుత మతికలహాలు ప్రజ్వరిల్లాయి"

"దారుణమైన ఈ కలహాలు దాదాపు 64 గ్రామాలలో వ్యాపించాయి కొన్ని కొన్ని గ్రామాలనుంచి మరవార్లంతా కట్టకట్టుకొని వచ్చి, ఏదో ఒక గ్రామంలోని హరిజనుల మీద హింసాకాండ ప్రారంభించేవారని తెలిసింది వీరుహరిజనుల గృహాలకు నిప్పు అంటించి, కంటికి కనుపించిన వస్తువల్లా దోచుకున్నారట హరిజనులు తమను, తమ పిల్లలను కాపాడుకునేందుకు ఇండ్లు వదలి వెళ్ళారు రెండు గ్రామాలలో మాత్రం హరిజనులు, మరవార్లకు ఎదురు తిరిగి ప్రతీకారంతీర్చుకున్నారు స్వార్థపరులైన ఎవరో కొద్దిమంది ప్రేరేపణవల్ల ఈ విధంగా వందలాది హరిజనులకు, కొంతమంది మరవార్లకు అగచాట్లు సంప్రాప్తమయ్యాయి. అనేక గ్రామాలలో హరిజనులు, ఉండటానికి నీడలేక, కట్టుబట్టలు తప్ప మిగిలిన వస్తువులన్నీ కోల్పోయి వచ్చి, ఏదో ఒక చోట తలదాచుకుంటున్నారు వీరి ఆహార వ్యాపారాలన్నీ దగ్ధమై పోయాయి కలహాలలో నష్టపోయిన మరవార్లకు, ధనవంతులైన కొందరు మరవార్లు వెంటనే సహాయంచేస్తున్నారు హరిజనులకు మాత్రం ప్రభుత్వం ప్రకటించిన కొద్ది సహాయం తప్ప మరేమీ లభించడం లేదు జిల్లాలో తక్షణం శాంతి భద్రతలను నెలకొల్పేందుకు ముఖ్యమంత్రి శ్రీ కామరాజనాడార్ తీసుకున్న చర్యలు నిజంగా ప్రశంసనీయంగా ఉన్నాయి అందుకు వారినీ, వారి ప్రభుత్వాన్నీ అభినందించవలసి ఉన్నది"

"శాంతి సంఘ సభ్యులమని ఆ ప్రాంతంలో చెప్పుకు తిరుగుతున్న వారు ప్రజల బాధలనివారణకు కృషి చెయ్యటం లేదని నిస్సందేహంగా చెప్పవచ్చు. వీరు దౌర్జన్యాలు జరిపినవారికి ప్రతినిధులుగా ఉంటున్నారనే విషయం కూడా తెలిసింది. ఈ శాంతి సంఘమే కనుక నిజంగా ప్రజలక్షేమం కోరేమే పాటు పడుతున్నట్లయితే, వీరు అసులు పోలీసు దళం అక్కడ ఉండరాదని వాదించి ఉండేవారు కాదు. వీరికి నిజానికి ఏదోవిధంగా దౌర్జన్య దాడులైన మరవార్లకు హరిజనులను అప్పగించటమే ప్రధానోద్దేశంగా కనుపిస్తుంది. ప్రభుత్వం పడుతున్న ఈరోజులలో హరిజనులను కాళ్ళతెంగా తమ క్రింద వుంచుకోటానికి మరవార్లకు గానీ, దేశంలో ఇతరులకుగాని సాధ్యం కాదు"

"మేము పర్యటించిన గ్రామాలన్నింటిలోను మామూలు పరిస్థితులు, నిర్వక్షేత్ర వరకు పోలీసు దళాలు ఉండాలని ప్రజలు కోరుతున్నారు ఇందుకు మద్రాసు ప్రభుత్వం అంగీకరించి మంచి పని చేసింది ప్రభుత్వం అవసరమైతే మరికొన్ని తీవ్ర చర్యలు తీసుకుని, ఈ మతికలహాలను పూర్తిగా అణిచివేసి, శాంతి భద్రతలను కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

సైనికవిద్యార్థులకు రాష్ట్రపతి సలహా

పూనా, సెప్టెంబరు 27 దేశ స్వాతంత్ర్యాన్ని దురాక్రమణ పాలు కాకుండా పోషించి, కాపాడి, రక్షించటానికి సంసిద్ధులుగా వుండాలని రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ సైనిక విద్యార్థులకు హితవు చెప్పారు.

నిండు అవతరణం మాటాడుతూ స్వాతంత్ర్యంకోసం పోరాడిన వారి గూర్చి ఎంతచెప్పినా వారిపని పూర్తి అయింది. ఇక ఆ స్వాతంత్ర్యాన్ని పోషించి, కాపాడి, రక్షించుకోవలసి వుంది. ఈ పని ఈ సంస్థ విద్యార్థులపైన వుంది మీరే దేశానికి సైనికులు కాబోయేవారు" అని అన్నారు

సర్వసైన్యాధ్యక్షుడుగా రాష్ట్రపతి సైనిక పాఠశాలను సందర్శించటం ఇదే మొదటిసారి. ఈ పాఠశాల 1955 నుండి పనిచేస్తోంది.

ముత్తురామలింగ తేవర్ అరెస్టు

మధురలో సాయుధ పోలీసుల కాపలా

మధుర, సెప్టెంబరు 28 లోక్‌సభ సభ్యుడు శ్రీ ముత్తురామలింగతేవార్‌ను నిర్బంధ నిరోధక చట్టం ప్రకారం ఈరాత్రి పదిన్నరగంటలకు అరెస్టు చేశారు ఈయన మారవకులవాయకుడు, తమిళనాడు ఫార్వర్డ్ బ్లాక్ నాయకుడు కూడా. ఇక్కడ జరుగుతున్న సంస్కరణ కాంగ్రెసుపక్షం పనులేశాన్ని ప్రారంభించి మద్రాసు ఎగువసభ సభ్యుడు శ్రీ టి జి. కృష్ణమూర్తినో కలిసి తిరిగివస్తూండగాఈయనను అరెస్టు చేశారు కాంగ్రెసునుండి విడిపోయిన వారితో ఏర్పాటు అయిన సంస్కరణ కాంగ్రెసు పక్షంతో కలిసి క్రిందటి ఎన్నికలలో కాంగ్రెసును ఫార్వర్డ్ బ్లాక్ ప్రతిఘటించింది.

శ్రీ తేవార్‌ను ఎక్కడకు తీసుకువెళ్ళారో తెలియలేదు ఈయన మొన్నటి ఎన్నికలలో శ్రీ విల్లి పుత్తూర్ నియోజకవర్గంనుండి లోక్ సభకు, ముదుకులతూర్ ద్విసభ్యనియోజకవర్గంనుండి మద్రాసు శాసనసభకు ఎన్నికయ్యారు. శాసనసభా సభ్యత్వానికి ఈయన రాజీనామాఇచ్చి, పార్లమెంటు సభ్యత్వాన్ని నిలుపుకొన్నారు శాసనసభకు జరిగిన ఉపఎన్నికలలో ఈయన సహచరుడు శ్రీ టి. యల్. కళివర్ణ తేవార్ ఎన్నికయ్యాడు కాంగ్రెసు అభ్యర్థికన్నా ఈయనకు 25 వేల ఓట్లు ఎక్కువవచ్చాయి

మధురలోని కీలక ప్రాంతాలలోను, విగుల జంక్షన్‌లలోను పాయుధపోలీసులను కాపలాపెటారు

ఈ యత్నను నిర్బంధించవలసిందని రామనాథపురం జిల్లాకలెక్టరు ఉత్తర్వు చేశారు. ఈయనను బహుశా వెల్లూరుకు తీసికొని వెళ్లారని తెలుస్తోంది

శ్రీ తేవార్‌ను అరెస్టుచేసినందుకు అల్లర్లు ఏమీచేయకుండా శాంతంగా ఉండవలసిందని శ్రీ టి జి కృష్ణమూర్తి, శ్రీ కళివర్ణ తేవార్ మధుర, రామనాథపురం జిల్లాలకు విజ్ఞప్తిచేశారు. శ్రీ తేవార్ అరెస్టువార్త తెలుసు దిగ్భ్రమ కలిగించిందనీ, ప్రాంతపరిస్థితులు ఏర్పడుతున్న సమయంలో ఈ చర్య తీసికొనడం తెలివైన పనికాదనీ పార్లమెంటుసభ్యుడు, ఫార్వర్డ్ బ్లాక్ నాయకుడు శ్రీ కె టి కె తంగమణి అన్నారు.

శీలసంపన్నులను సృష్టించే ఇంజనీర్లు కావాలి

విశ్వవిద్యాలయాలకు రాష్ట్రపతి సలహా

పూనా, సెప్టెంబరు 28 : వర్తమానంలోనూ, భవిష్యత్‌లోనూ భారతదేశావసరాలకు తగ్గట్లుగా, విశ్వవిద్యాయాలు మార్పు చెందాలని, రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ హెచ్చరించారు.

"విశ్వవిద్యాలయాలు, కేవలం ఇంజనీర్లను, శిల్పులను సృష్టించడంమాత్రమే గాగుండ వీరుకూడా దేశాభివృద్ధి ప్రణాళికలకు అవసరమే కాని, మానవులను మానవులుగా తయారుచేసే ఇంజనీర్లను, శిల్పులను విశ్వవిద్యాలయాలు సృష్టించాలి" అని రాష్ట్రపతి అన్నారు.

డా॥ రాజేంద్రప్రసాద్ పూనా విశ్వవిద్యాలయ పాలకసభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ "భవిష్యత్తుకు తగ్గట్లు తయారుకావాలని ఆశిస్తున్న ఈ స్వతంత్ర భారతదేశంలో మనకు కావలసిందల్లా. సత్శీలసంపన్నులను తయారు చేయగల ఇంజనీర్లు ఇటువంటివారుచాలమంది కావాలి. మంచిశీలము, నిజాయతీ కలిగి, తమకు అప్పగించిన పనిని చేయగల దక్షులను ఈ ఇంజనీర్లు సృష్టించాలి" అన్నారు.

"విశ్వవిద్యాలయాలలో విద్యార్థుల శీలాన్ని పెంపొందించే కృషి కొంత దిగజారిందని నా భావం."

"ప్రతిరోజు ఎక్కడో ఒకచోట విమానప్రమాదమో, రైలుప్రమాదమో ఏదో ఒకరకమైన ప్రమాదం జరుగుతున్నట్లు వింటున్నాం. వీటిల్లో చాలా మటుకు ఇంజనుచెడి సంభవించే ప్రమాదాలు కావు వాటిని నడిపే మనుష్యుల లోపమేమోనని నా అభిప్రాయం. అటువంటి లోపాలకు కల కారణాలు తొలగిందడమన్నది జాతి శ్రేయస్సుకు చాలా ముఖ్యం"

"మనిషి లోపంవల్ల నే యంత్రం చెడిపోవడం జరిగినప్పటికీ - యంత్రం కూడా మానవుడు సృష్టించిందేగదా - ఇప్పుడు భారతదేశం యంత్రాన్ని నిర్మించదలిచి విదేశాలనుండి తెప్పించుకొంటున్నా - ఏమైనప్పటికీ, ఆ యంత్రాలు నడపవలసింది భారత ఇంజనీర్లు, కార్మికులే. ఆ యంత్రాలలో లోపం వచ్చిందంటే, వాటిని నడిపేవారి లోపమే నన్నమాట కాబట్టి, శీలసంపన్నులను తయారుచేసే విషయమై విశ్వవిద్యాలయాలు ఎక్కువ శ్రద్ధ వహించాలి.

పూర్వకాలంలోని నలంద తక్షశిల విశ్వవిద్యాలయాల సంగతి ప్రస్తావించి, విద్యార్థులను శీలసంపన్నులుగా చేయడంలో అవి ఎక్కువ శ్రద్ధ వహించాయని అన్నారు "ఇప్పుడో, అది ఆశ్చర్యపడించుకోవలసిన విషయం కాదనే భావం వచ్చింది. విద్యార్థి జీవితాన్ని నియమబద్ధం చేసేందుకు గాని, మానవ జీవితానికి ప్రధానమైన సిద్ధాంతాలను విద్యార్థులు అలవర్చుకొనేట్లు చేసేందుకుగాని ప్రయత్నమేమీ జరగడం లేదు"

నియమబద్ధం చేయడమంటే మూసపోసినట్లుగా ఒక పద్ధతికే మలచడమని [illegible] వంటిది ఎవరికివారు లోనుండి పెంపొందించుకోవాలి, ఇంకొకరు బలవంతంగా రుద్దడం కూడదు"

విద్యకు నిజంగా ప్రయోజనమేదైనా ఉంటే, పాఠశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో ఉపాధ్యాయులు మానవునిలో సహజంగా ఉన్న గుణాలను పైకి తీసుకొనిరావడమే ఆప్రయోజనం"

"ఇప్పుడు అంతా భారతదేశాభివృద్ధి కృషిలో నిమగ్నమై ఉన్నాడు ఈ నాడు మనంచేసిన కృషిమూలి, మన భావితరాలవారు గర్వపడతారు. కనుక, మన అభివృద్ధి ప్రణాళికను అమలుజరిపేందుకు ఇంజనీర్లు, శిల్పులు కావాలి అయితే, ఈ ఇంజనీర్లకు, శిల్పులకు, విశ్వవిద్యాలయాలు ఉద్దీపనిచ్చేవిధంగా ఉండడం అవసరం" అని డా॥ ప్రసాద్ అన్నారు

ఈ మధ్యకాలంలో విద్యారంగంలో వచ్చిన అభివృద్ధిపంగతి ప్రస్తావించి, "ఈ అభివృద్ధి అన్నది అడ్డంగా పెరుగుతుందేగాని నిలువుగా పెరగడం లేదు. విస్తృతమైందేగాని, స్థాయి పెరగలేదు" అని విమర్శించారు

శీలసంపన్నులను తయారు చేయడం విశ్వవిద్యాలయాల పని అని చెబుతూ ఇలా అన్నారు. "ప్రపంచానికి భారతదేశం ఇచ్చే సందేశం ఒకటి ఉన్నదని మీరు గుర్తుంచుకోవాలి ఈ నాడుమనం ఇతర దేశాలనుండి స్వీకరించేది చాలా ఉన్నా, మనం ఇతరదేశాలకు ఇవ్వవలసినవికూడా కొన్ని ఉన్నాయి. కాని అలా ఇచ్చేముందు, మనం ఏమి ఇవ్వాలి అన్న విషయంకూడా ఆలోచించాలి" అన్నారు.

జ్ఞానము-కర్మ వీటి సంయోగం మానవునికి ఉండవలసిన ప్రధానమైనలక్షణం అన్నారు

పాఠశాలల్లో, కళాశాలల్

దక్షిణ రైల్వే

1-10-57 నుండి మార్పు చేయబడిన టైంటేబిల్స్.

సబర్బన్ సర్వీసు - మద్రాసు ఏరియా

సబర్బన్ రైళ్లు టైములు, కేవ సబర్బన్ రైళ్లు మార్పులు మొదలు బాటిలో 1-10-57 నుండి చేయబడు చాల ముఖ్యమైన మార్పుల వివరములు ఈ దిగువ సదవారింపబడినవి. వివరములకు, మధ్య మధ్య స్టేషనులలోని టైము మార్పులకు స్టేషనులలో అమ్మబడు టైంటేబిలనుగాని, స్టేషనులలో ప్రదర్శింపబడు షీట్ టైంటేబిల్సు కాని చూడవచ్చును.

I. ప్రవేశపెట్టబడిన రైళ్లు :

రైలు నెం; వివరము.	స్టేషను	బయలుదేరు గం. ని.	స్టేషను	చేరు గం. ని.
బ్రాడ్ గేజ్				
E. 42 విల్లివాకం-మద్రాసు సెంట్రల్ ప్యాసింజరు (ఆదివారం మినహా రోజులలో)	విల్లివాకం	11-00	మద్రాసు సెంట్రల్	11,35
R. Q T పేసిన్ బ్రిడ్జి పేసిన్ బ్రిడ్జి రాయపురం ప్యాసింజర్ (ప్రతిరోజు)	రాయపురం	12 52	పేసిన్ బ్రిడ్జి	13-05
II. రద్దు చేయబడిన రైళ్లు :				
బ్రాడ్ గేజ్				
R. Q. 20 రాయపురం- రాయపురం పేసిన్ బ్రిడ్జి ప్యాసింజర్ (ప్రతిదినము)	పేసిన్ బ్రిడ్జి	9-54	పేసిన్ బ్రిడ్జి	10-05
III. పూర్తిగా ఆపుచేసిన రైలు :				
రైలు నెంబరు & వివరము.			స్టేషన్	
బ్రాడ్ గేజ్				
H. 85 మద్రాసు - సెంట్రల్ - తిరువళ్ళూరు ప్యాసింజరు (ప్రతిదినము)		* పెరంబూరు క్యారేజ్ వర్క్సు * పెరంబూరు లోకో వర్క్సు		

* నెం. 819 మద్రాసు - తెంగుళూరు సిటీ ప్యాసింజరు, క్రొత్తగా సవరింపబడిన నెంబరు 99, ఈ దిగువ స్టేషన్లలో అగును.

IV. టైములలో మార్పులు :

రైలు నెం. & వివరములు	స్టేషను	బయలుదేరు గం. ని.	స్టేషను	చేరు గం. ని.
బ్రాడ్ గేజ్				
C. 89. మద్రాసు సెంట్రల్ అర్కోణం ప్యాసింజరు (ప్రతిదినము)	మద్రాసు సెంట్రల్	7-45	అర్కోణం	10-20
W. III 71 విల్లివాకం తిరువళ్ళూరు ప్యాసింజరు (ప్రతిదినము)	విల్లివాకం	6-49	తిరువళ్ళూరు	7-55
D. 98. మద్రాసు సెంట్రల్ తిరువళ్ళూరు ప్యాసింజరు (ప్రతి దినము)	మద్రాసు సెంట్రల్	17-15	తిరువళ్ళూరు	18-40
C. 88. అర్కోణం - విల్లివాకం (ఆదివారం మినహా రోజులలో)	అర్కోణం	8-25	విల్లివాకం	8-55
F. 80. అర్కోణం - అర్కోణం మద్రాసు సెంట్రల్ ప్యాసింజరు (ప్రతి దినము)	మద్రాసు సెంట్రల్	17-15	మద్రాసు సెంట్రల్	19-52
W. III 100 తిరువళ్ళూరు తిరువళ్ళూరు మద్రాసు సెంట్రల్ ప్యాసింజరు (ప్రతి రోజు)	తిరువళ్ళూరు	8-49	మద్రాసు సెంట్రల్	10-18
T. 80. తిరువళ్ళూరు-మద్రాసు సెంట్రల్ ప్యాసింజరు (ప్రతి రోజు)	తిరువళ్ళూరు	9-30	మద్రాసు సెంట్రల్	11-08
F. 68. తిరువళ్ళూరు-మద్రాసు సెంట్రల్ ప్యాసింజరు (ప్రతి రోజు)	తిరువళ్ళూరు	11-28	మద్రాసు సెంట్రల్	12-52
W. III 92 తిరువళ్ళూరు - మద్రాసు సెంట్రల్ ప్యాసింజరు (ప్రతి రోజు)	తిరువళ్ళూరు	15-05	మద్రాసు సెంట్రల్	16-40
B. 74. తిరువళ్ళూరు - మద్రాసు సెంట్రల్ ప్యాసింజరు (ప్రతి రోజు)	తిరువళ్ళూరు	17-05	మద్రాసు సెంట్రల్	18-34
C. 50. విల్లివాక్కం - మద్రాసు సెంట్రల్ ప్యాసింజరు (ప్రతి దినము)	విల్లివాక్కం	6-07	మద్రాసు సెంట్రల్	6-37
D. 64. విల్లివాక్కం - మద్రాసు సెంట్రల్ ప్యాసింజరు (ప్రతి రోజు)	విల్లివాక్కం	7-50	మద్రాసు సెంట్రల్	8-20
H. 84 విల్లివాక్కం - రాయపురం ప్యాసింజరు (ప్రతిరోజు)	విల్లివాక్కం	19.00	రాయపురం	19.30
B. 86 రాయపురం - తిరువళ్ళూరు ప్యాసింజరు (ప్రతిరోజు)	రాయపురం	10-15	తిరువళ్ళూరు	11-58
W. III 65 మద్రాసు సెంట్రల్-గుమ్మిడి పూండి ప్యాసింజరు	మద్రాసు సెంట్రల్	17 35	గుమ్మిడి పూండి	19-40
H. 152 పొన్నేరి - పొన్నేరి మద్రాసు సెంట్రల్ ప్యాసింజరు	పొన్నేరి	6-15	మద్రాసు సెంట్రల్	7-27
K. 60. గుమ్మిడి పూండి - గుమ్మిడి మద్రాసు సెంట్రల్ పూండి ప్యాసింజరు	గుమ్మిడి పూండి	7-45	మద్రాసు సెంట్రల్	9-14
మీటర్ గేజ్				
687. మద్రాసు బీచ్ - మద్రాసు కంజీవరం ప్యాసింజరు	బీచ్	5-24	కంజీవరం	9-48
641. మద్రాసు బీచ్ - కంజీవరం ప్యాసింజరు	,,	17-58	,,	21-45
1819. తాంబరం - చెంగల్ పట్ ప్యాసింజరు, మార్పుచేసిన నెం. 619.	తాంబరం	18-50	చెంగల్ పట్	15-10
642. కంజీవరం, మద్రాసు కంజీవరం బీచ్ ప్యాసింజరు	కంజీవరం	5-55	మద్రాసు బీచ్	9-26
646. కంజీవరం మద్రాసు బీచ్ ప్యాసింజరు	,,	6-58	,,	9-54

చీఫ్ ఆపరేటింగు సూపరింటెండెంటు.

ఆంధ్రప్రదేశ్ ప్రధాన న్యాయస్థానం

పొగాకు వర్తకుల రిట్ దరఖాస్తుల త్రోసివేత

మద్రాసు, సెప్టెంబరు 27 "పన్నుల శాసనమైనా మరే ఇతర శాసనాలైనా సమర్థనమార్గానికి లోబడి వుండాలి అయితే పన్నులు విధించే చట్టాల విషయంలో శాసనాధికారులు ప్రభుత్వాలకు పరిశీలనలో కొంత స్వేచ్ఛ యివ్వటం జరిగింది" అని ఆంధ్రప్రదేశ్ ప్రధాన న్యాయస్థానంలో యీ నాళ ప్ర॥ న్యా॥ కోకా సుబ్బారావు, న్యా॥ జగన్మోహనరెడ్డి పొగాకు వర్తకులు పెట్టుకున్న రిట్ దరఖాస్తులను త్రోసి వేస్తూ తీర్పు చెప్పారు.

వర్జీనియా పొగాకు నుడి పొగాకులపై అమ్మకాల పన్నును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విధించడంలో చూపిన విచక్షణను ప్రశ్నిస్తూ పొగాకువర్తకులు యీ దరఖాస్తులను శాఖలు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీరిగా పొగాకుమీద పన్నుల విధింపు విషయంలో విచక్షణ చూపకుండా ప్రభుత్వాన్ని ఆపుచేయమని తమ దరఖాస్తులలో పొగాకు వర్తకులు కోరారు.

విదేశాలకు ఎగుమతిచేసేనిమిత్తం వర్తకులు చేసే కొనుగోలు ఎగుమతిచేయని సిద్ధపడటానికి ప్రయత్నమేగాని ఎగుమతికి సంబంధించిన చర్యకాదని మాత్రం న్యాయమూర్తులు యీనందర్భమునఅభిప్రాయాన్ని సూచించారు.

ఈ విషయమై ప్రధాన న్యాయస్థానంలో ఎనిమిది రిట్ దరఖాస్తులు చాలా అయినవి దరఖాస్తు దార్లు అందరూ పొగాకు ఎగుమతి వ్యాపారస్థులు ఈ వర్తకులు పొగాకును బ్రిటను, హాంకాంగ్, చైనా, జపాను మొదలయిన విదేశాలకు ఎగుమతి చేసే ఉద్దేశంతో స్థానిక మార్కెటులో కొంటారు. మద్రాసు అమ్మకాల పన్ను క్రింద మరి పొగాకుకు అమ్మకం పన్ను లేదు. అయితే ఆంధ్ర చట్టం మాత్రం, పొగాకు మినహాయించి మరి పొగాకుకు అమ్మకం పన్ను విధిస్తున్నది.

దరఖాస్తుదార్లు తమ వాదనలో యీ విధంగా తెలిపారు. రాజ్యాంగ చట్టం 14 వ నిబంధన అనుసరించి అందరికీ శాసనాల నుంచి సమాన రక్షణ యిచ్చే మార్గానికి యీ పన్ను విధింపులో ప్రభుత్వం చూపిన వివక్షత భంగకరముగా ఉన్నది. పొగాకు రకాలలో యితర జాతికి వదిలేసి వర్జీనియా పొగాకుమీద ప్రభుత్వం పన్ను విధింపకపోవడం వివక్షత అవుతుంది. అదీగాక ఎగుమతి చేయటానికి చేసే కొనుగోలు మీద పన్ను విధించటానికి రాజ్యాధికారము లేదు. ఆంధ్ర అమ్మకాల పన్ను చట్టం పరతులు అస్పష్టముగా ఉండడం వల్ల పన్ను విధించటానికి అది ప్రాతిపదిక కాజాలదు.

ప్రధాన న్యాయమూర్తి 28 పుటల తీర్పులో న్యాయశాసనాల సమానభావ సూత్రానికి సంబంధించిన సుప్రీంకోర్టు తీర్పులను ఇంకా ఇతర కోర్టుల తీర్పులను పరిశీలించి పన్నుల శాసనాల విషయంలో సమాన రక్షణ సూత్రము అంతగా వర్తిస్తుందని కోర్టుఅభిప్రాయం కాదని సూచించారు.

పన్నుల శాసనాలు తమ కొరకాన్ను పారం చేసేహక్కు ప్రభుత్వాలకు ఉన్నదని, అయితే శాసనాల సమాన రక్షణ సూత్రాన్ని కావాలని త్రోసిపుచ్చే విధంగా అది ఉండరాదని న్యాయమూర్తులు అన్నారు. ఈ మార్గులో ప్రభుత్వం పన్నుల వర్గీకరణ చేయటానికి స్వేచ్ఛ ఉండనేవుంది.

వర్తకులు పొగాకును విదేశాల కొనుగోలు చేయటానికి కొన్నారనీ అట్టి కొనుగోలుపై పన్ను వేయడం పరికాదనే వాదనగురించి న్యాయమూర్తులు అభిప్రాయం తెలుపుతూ ఎగుమతులకై చేసే కొనుగోలు అందుకు సిద్ధం కావటానికి ప్రయత్నమే అవుతుందని అది ఎగుమతి దర్య కాకపోవచ్చని తెలియజేశారు. ఆంధ్ర అమ్మకాల పన్ను శాసనం మరతులు వారుంటం వారించినట్లు అస్పష్టముగా లేదని వాటిని సరిగా అర్థంచేసుకుంటే పంజేయం యేమీ ఉండదని న్యాయమూర్తులు పిల్లడించారు

ఈ రిట్ దరఖాస్తులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి తదితరులు వాదులు చేశారు. ప్రభుత్వం తరపున అడ్వకేటు జనరల్ శ్రీ దువ్వూరి సరళరాజు, ప్రభుత్వ ప్లీడరుకుగాను అడ్వకేటు శ్రీ డి వి శాస్త్రి వాదించారు వారుల తరపున శ్రీ పి ఎ చౌదరి, శ్రీమతి పి వెంకాయమ్మ, శ్రీ జే. వి. కృష్ణశర్మ వాదించారు.

రొంపేరు భూముల పంపకం

నిడుబ్రోలు, సెప్టెంబరు 25 రొంపేరు భూముల పంపకం కోసం చీరాలలో ఏర్పాటు చేసిన డిప్యూటి కలెక్టరు కార్యాలయాన్ని మరొక సంవత్సరం పాటు ఉంచి, రొంపేరుకు తూర్పుగానూ, పడమరగానూ ఉన్న 25 వేల ఎకరాల భూమిని పంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించి నట్లు శ్రీ ప్రగడకోటయ్య తెల్పారు (స్వ. వి)

చీరాలలో వ్యభిచార నిర్మూలన చట్టం

చీరాల, సెప్టెంబరు 26 పురపాలక సంఘం ఇన్చార్జి కమీషనర్ శ్రీ ఎస్. పి. రంగనాయకులు నాయుడు అధ్యక్షతన సమావేశమై, పట్టణంలో వ్యభిచార నిర్మూలన చట్టాన్ని అమలు బరపాలని తీర్మానించింది.

శాసనసభల్లో మూడవవంతు న్యాయవాదులు ఉండాలి

అనంతశయనం అయ్యంగారు సలహా: సమ్మెలు ఇక వద్దని ఉద్యోగులకు విజ్ఞప్తి

కడప, సెప్టెంబరు 26 : జాతీయోద్యమంలో చురుకుగా పాల్గొన్నట్లే నవభారత పునర్నిర్మాణ కార్యక్రమాలకు సంబంధించిన ఆర్థిక, రాజకీయ, కార్యకలాపాలలో కూడా న్యాయవాదులు ప్రవేశించాలని లోక్ సభ సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగారు నిన్న న్యాయవాదసంఘ స్వాగత సభలో మాట్లాడుతూ సలహా ఇచ్చారు. శాసనసభలలో కనీసం మూడవవంతయినా న్యాయవాదులై వుండాలని తమ అభిప్రాయం వెల్లడించారు.

శ్రీ జి. సుబ్బారావు స్వాగత మిచ్చారు.

శ్రీ అయ్యంగారు మాట్లాడుతూ జాతీయోద్యమం సమీక్షించారు. రాజ్యాంగ రచనకు జారీచ్చిన సలహాలు అమూల్యమయినవి. శాసనసభలద్వారా తిరిగి చేసేపనకు పూనుకోవాలని సూచించారు. బిలులను పరిశీలించి తమ సలహా నిస్తూ వుండాలని కోరారు. గ్రామప్రాంతాల ప్రజలలో తరచుసంబంధాలు పెట్టుకోవాలని చెప్పారు.

విద్యార్థులకు సలహా

ప్రభుత్వ అర్టు కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకులు, సమావేశంలో మాట్లాడుతూ రాజకీయాలలో అంతర్భాగంగా విద్యార్థులు పాల్గొనవలదని అంతగమనిస్తూ వుండాలని చెప్పారు. దేశ స్వాతంత్ర్యపోరాటానికి విద్యార్థులు చూపిన ధైర్యసాహసాలు ప్రశంసిస్తూ ఇక ఆర్థిక పునర్నిర్మాణ కృషిపట్ల కృషి జరగాల్సియుండన్నారు. ప్రణాళికలను బాగా చదివి అర్థం చేసుకోవాలని కోరారు.

శ్రీ యస్. రామారావు స్వాగత మిచ్చారు. శ్రీ జి. వి. రంగారెడ్డి వందనం సమర్పించారు.

భూసేకరణ సంపద అభివృద్ధి

జిల్లా విద్యార్థి కాంగ్రెసు తంపుడ శ్రీయరుగుల ఆర్. మల్లికార్జున రెడ్డి, యం. సుబ్బన్న, వి. ఆదినారాయణ రెడ్డి, పి. వి. ఓబుల్ రెడ్డి, బాబు దేవరావు, శ్రీ అయ్యంగారును కలుసుకుని కడపజిల్లాలో భూసేకరణ సంపద అన్వేషణ, పరిశోధనం పట్ల శ్రద్ధతీసుకోవాలని ప్రభుత్వాన్ని గట్టిగా కోరవలసిందిగా విజ్ఞప్తిచేశారు. భూగర్భ పరిశోధన, ఖనిజపరిశోధన సంస్థలు కడపలో ఏర్పాటుచేయాలని కోరారు.

ఈ విషయం ప్రభుత్వానికి వచ్చేలా చేస్తానని శ్రీ అయ్యంగారు చెప్పారు.

స్థానిక సంస్థల ప్రాముఖ్యం

పురపాలక సంఘం పారసత్కారం చేసింది. శ్రీ కె. రామచంద్రరావు స్వాగతమిచ్చారు. శ్రీ అయ్యంగారు మాట్లాడుతూ జాతీయ జీవనానికి తయారుచేసేందుకు స్థానిక సంస్థలు మరచి అవకాశాలు కలుగజేస్తాయని సేవాపరులైనవారు ఈ అవకాశం వినియోగించుకోవాలని కులమత విభేదాలకు తావివ్వరాదని కోరారు. జాగ్రత్తగా పథకాలురచించి పాదుపుగా ఖర్చుచేయాలని సూచించారు.

జనాబ్ మహమ్మద్ రహీంతుల్లా వందనమర్పిస్తూ జిల్లాలో అభివృద్ధి పనులకు ఉదారంగా నిధులు కేటాయించాలని విజ్ఞప్తిచేశారు.

దేశసేవకు దీక్ష బూనాలి

జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడ బహిరంగసభ జరిగింది. శ్రీ పి. కాశిరెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ అయ్యంగారు మాట్లాడుతూ ఆర్థిక పరిస్థితులు మెరుగుకావడంవల్ల స్వాతంత్ర్యంఫలితాలు ప్రజలకు కన్పించకపోవడం సహజమేనన్నారు. ఈ సభలోనూ జరిగిన బ్రహ్మాండమైన అభివృద్ధి పనులను సమీక్షించారు ప్రభుత్వానికి సహకారమిచ్చి అధికోత్పత్తికి నిర్విరామకృషి జరపడంద్వారా అన్నిక్షేత్రసమస్యలను పరిష్కరించవచ్చన్నారు. లోపాలన్నిటికీ ప్రభుత్వాన్నే నిందించడం సమంజసం కాదనీ, ఇది పరిస్థితి కాసుపడేందుకు ఏమాత్రం దోహదపడదు వ్యవస్థలదని అన్నారు. ధనికులనే పేదవానిగా మార్చడం మన జాయకులు నిర్ణయించిన "సోషలిజం" గాదని, పేదల జీవనప్రమాణం అభివృద్ధి చెందడం మనలక్ష్యమనీ అన్నారు. రష్యాలో జరిగేదంతా మంచిదనని, అక్కడ ప్రభుత్వవ్యవస్థ ఉత్తమమైనదని పొగడటం అవివేకమని, బహుళపక్ష వ్యవస్థనునిర్మించిన మన ప్రజాస్వామిక పేమేలని చెప్పారు. ప్రభుత్వోద్యోగుల పెమ్మల చెదరింపు, పనిమందకొడిగా చేయడం, నిరసిస్తూ స్వేచ్ఛాభారతంలో ఇదిపరిణామ పద్ధతికాదన్నారు.

అధ్యక్షులు మాట్లాడుతూ జిల్లాలో రైలుమార్గాలు విస్తరింపజేయాలనీ, తుంగభద్ర ఎగువకాల్వపని అపరాదనీ కోరారు.

శ్రీ వి రామిరెడ్డి తాము ప్రజలకిచ్చిన హామీలను అమలుజరపడానికి కృషిచేస్తున్నామన్నారు.

శ్రీ టి రాధాకృష్ణచెట్టి వందనమర్పించారు. (స్వ. వి.)

బుణాల వసూళ్లు వాయిదా వేయాలి

అనంతపురం జిల్లా రైతు సంఘం వినతి

అనంతపురం, సెప్టెంబరు 23 : జిల్లా రైతుసంఘ కార్యవర్గం, సర్వసభ్య, సంయుక్త సమావేశం నిన్న మొన్న జరిగాయి. శ్రీ వి. సదాశివన్ నివేదిక సమర్పించారు.

రైతులవద్ద డబ్బు లేని సమయంలో అప్పుల వసూళ్లు తగవనీ, శ్రీబ్రతరిలో కొద్దిగా వసూలు చేసుకోవాలనీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తీవ్రమైన బహిరూముల పంపిణీలో అక్రమాలు నివారించినట్లే పేదరైతులకే అని లభించేటట్లు చూడాలనీ, కోరారు. క్రొత్త పన్నుల విధింపుపట్ల రైతులు అసమ్మతి తెలపాలని సూచించారు. క్రయ విక్రయ సంఘాలలో వ్యాపారస్థులకు గాక రైతులకే ఎక్కువ ఋణాలు లభింపజేయాలని, గ్రామ పరపతి సంఘాలలో మధ్యరకం ఋణాలు విరివిగా లభించే పూర్వకృషి కలుగజేయాలని కోరారు. జిల్లా, తాలూకా ప్రణాళిక సంఘాలలో రైతు సంఘాలకు ప్రాతినిధ్య మిచ్చి రైతుల ఇబ్బందులు వింటూ వుండాలని సూచించారు. కావుల పట్టిడీ పథకం తిరిగి ప్రవేశపెట్టాలని అభ్యర్థించారు.

తుంగభద్ర ఎగువకాల్వ పనిని ఎటి పరిస్థితుల్లోను ఆపుజేయరాదని కోరారు వ్యవసాయ అవసరాలకు విద్యుచ్ఛక్తి విరివిగా సరఫరా చేయాలని సూచిస్తూ కంతులు లాభం పుంటే కాలువన్న సూత్రం అంగీకరించి విద్యుచ్ఛక్తి పథకాలు అమలు జరపాలని సూచించారు.

హిందూపురంలో సహకారపక్కర ఫ్యాక్టరీ స్థాపనకు అవసరమైన రూ 8 లక్షల మూలధనం రు 6 లక్షలుకుతగ్గించి, ప్రజలవద్ద విరాళాల వసూలుకు వ్యక్తిగా మళ్ళీ పాడిగించాలని కోరారు.

వ్యవసాయ డిమాండ్ సేల్స్ కార్యాలయాలలో పని తగ్గించి రైతులలో ఎక్కువ కలిసి తిరిగేటట్లు చేసి ఆధునిక వ్యవసాయ పద్ధతులను బోధించాలని సూచించారు.

కలవారు ఇవ్వాలి: లేనివారిచే పాదుపు

కళా వెంకట్రావు సలహా: కోటిపల్లికి విద్యుద్దీపాలు

కాకినాడ, సెప్టెంబరు 25 కోటిపల్లి గ్రామంలో విద్యుద్దీపాలకు రెవిన్యూ మంత్రి శ్రీ కళావెంకట్రావు ప్రారంభం చేస్తూ ధనికులు దుబారా ఖర్చులు మానుకొని ప్రభుత్వానికి ఋణాలివ్వాలని, లేనివారు తమ ఖర్చు తగ్గించుకొని పొదుపు ఉద్యమానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

మంత్రి శ్రీ జే. వి. నరసింగరావు అధ్యక్షత వహించారు. శ్రీ రేమళ్ళ తిరుపతిరావు, శ్రీ కె దయానందరాజు, మంత్రులకు స్వాగతమిచ్చారు. పంచాయతీబోర్డు స్వాగత పత్రాలు సమర్పించింది.

శ్రీ నరసింగరావు సమాధానమిస్తూ కుటీరపరిశ్రమలకు, వ్యవసాయానికి, విద్యుచ్ఛక్తిని విరివిగా బాడాలనీ, తూర్పు గోదావరి జిల్లాలో విద్యుచ్ఛక్తి విస్తరణ, బాడకం, కూడా బాగానే వున్నదని, చెప్పారు

శ్రీ కళా వెంకట్రావు మాట్లాడుతూ అభివృద్ధిని, అధిక సౌకర్యాలనూ, కోరే వారు పన్నులు పెంపుదలను వ్యతిరేకించడం, న్యాయం కాదన్నారు. క్రొత్త పన్నులు విధించే అవకాశం కూడా వున్నదన్నారు. కలవారు ఋణాలిచ్చి, లేనివారు పొదుపుచేసి ప్రభుత్వానికి సహాయపడాలనికోరారు. శాసనసభ్యుడు శ్రీ తిరుపతిరావు నియోజకవర్గ స్థితిగతులను ఎప్పటికప్పుడు తెలుపుతూనే వున్నారన్నారు.

పేదలకు భూమి ఇచ్చే యోచన

నిడుబ్రోలు, సెప్టెంబరు 25 :— లోగడ వివిధ ప్రదేశాలలో కొందరు వ్యక్తులకు దీర్ఘకాల కౌలుకిచ్చిన వేలాది ఎకరాల భూమిని స్వాధీన పరుచుకుని, దానిని పేదలకు ఇచ్చే విషయమై ఆలోచిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తెల్పిందని శ్రీ ప్రగడకోటయ్య ప్రకటించారు. (స్వ. వి.)

చిన్న మొత్తాల పొదుపు

మంత్రి నరసింగరావు కృషి

హైదరాబాదు, సెప్టెంబరు 28 చిన్న మొత్తాల పొదుపు ఉద్యమంలో ప్రజల సహకారాన్ని సంపాదించేందుకు, రహదార్లు భాషాసంస్థ శ్రీ మందుముల నరసింగరావు 23, 24 తేదీలలో నారాయణపేట, మహబూబ్ నగర్ పర్యటించారు. అక్కడ సభ జరిపి, రెండు ఊళ్ళవారు రెండులక్షలు ఇవ్వాలని మంత్రి విజ్ఞప్తిచేశారు.

వరకడోమకొండ పల్లి సభలో ఉపన్యసించారు వర్తకులు ప్రజలు చిన్న మొత్తాల పొదుపు ఉద్యమానికి తోడ్పడాలని విజ్ఞప్తిచేశారు

అక్కడి జనరాశకళాశాల విద్యార్థుల సభలో ప్రసంగిస్తూ, శిక్షణ పొందిన వారు ప్రజాసేవకు జీవితం అంకితంచేసి, నిజమైన ప్రజాసాయకులుగా తయారు కావాలని సలహా ఇచ్చారు

శ్రీ వానమామలై వరదాచారి, 'జాగా స్టువసాగర్' అను పేరాంతరకు మంత్రికి అంకితంచేశారు. శ్రీ వరదాచారి పొందిన్యాన్ని మంత్రి ప్రశంసించారు. ఇటువంటి పండితులను ప్రభుత్వం తప్పకుండా ఆదరిస్తుందన్నారు.

గుంటూరులో దేశభక్తుని సమాధి

మరమ్మతు అవసరమని ప్రభుత్వానికి విజ్ఞప్తి

హైదరాబాదు, సెప్టెంబరు 27. దేశభక్త శ్రీ కొండా వెంకటప్పయ్య పంతులు స్మారకార్థం నిర్మించిన సమాధి తగిన మరమ్మతులు అవసరమని, అందుకు ప్రభుత్వం గట్టి వర్షం తీసుకోవాలని గుంటూరు నగర యువజన కాంగ్రెసు సంఘం, రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుకు విజ్ఞప్తి చేశారు.

దేశభక్తుని స్మారకార్థం ఈ సమాధి ఒక పొరంబోకు భూమిపై నిర్మించారు. ఇప్పుడా భూమిని కొందరు పట్టా విరుద్ధంగా ఆక్రమించుకొన్నారు. వారందరిని ప్రభుత్వం తొలగించి వేసి సమాధిదగ్గర ఒక పార్కు నేయించాలని, ఒక గ్రంథాలయాన్ని నెలకొల్పాటు చేయాలని, వీరు విజ్ఞప్తి చేశారు.

'బస్సు రవాణా జాతీయం చేయాలి'

హైదరాబాదు, సెప్టెంబరు 27 : ఆంధ్రప్రదేశ్‌లో, బస్సురవాణాను ప్రభుత్వం జాతీయం చేయాలని, గుంటూరు బస్సు ప్రయాణీకుల సంఘాధ్యక్షుడు శ్రీ పి. శశికరరావు రాష్ట్ర ముఖ్యమంత్రికి ఒక విజ్ఞాపన సమర్పించారు.

గాంధీ జయంతి ఉత్సవాలు

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి విజ్ఞప్తి

హైదరాబాదు, సెప్టెం 28 : గాంధీ జయంతి వారం ఉత్సవాలను అక్టోబరు 2 మొదలుకొని మహామహులుగా వైభవంతో జరపాలని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ యస్. పరోత్తమరెడ్డి అన్ని జిల్లా కాంగ్రెస్ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నారు. నిర్మాణ కార్యక్రమ సంస్థలు కాంగ్రెస్ సంస్థలు అన్నీ యీ ఉత్సవాలలో పాలొని వాటిని జయప్రదం చేయాలని ఖాదీ హుండీల అమ్మకం మొదలగు నిర్మాణాత్మక కార్యక్రమాలకూడా జరపాలనీ వారు విన్నవించి ఉన్నారు. అక్టోబరు 2 వ తేదీని ముఖ్యంగా ప్రభాత్ ఫేరీలు ఏర్పాటుచేసి, సామూహికంగా కటాయి సూత్రయజ్ఞం జరపాలని పాయింత్రం బహిరంగ ఉపదేశాలను తెలపటానికి బహిరంగసభలు జరపాలని కూడా వారు తెలియజేశారు.

భద్రాచలంలో బియ్యం దరలు

భద్రాచలం, సెప్టెంబరు 28 పరదల మూలంగా ఈ తాలూకాలో పంట దెబ్బతిన్నందున చాలినంతగా యీ ప్రాంతం బియ్యం సరఫరా కావడం లేదు రాజమండ్రి తదితరచోట్ల నుంచి దిగుమతి చేసుకున్న బియ్యం ధరలు ఎక్కువగా వుంటాయి. ప్రస్తుతం పొ 222 బస్తా టోకు ధరలిలా వున్నాయి.

అక్కుర్లు	...	రు 60
యస్. యల్. ఓ.		60
కిచిడీ	...	68
గరికలు (తెలుపు, ఎరుపు)		58
నూకలు	...	43
చోళం (తెలుపు, పసుపు)		40

రాజ్‌భవన్ వార్తలు

గవర్నరును 26 తేదీన ఈ క్రింది వారు సందర్శించారు. జాతీయ కార్మిక సంఘం పక్కర్ నగర్ శాఖ అధ్యక్షుడు శ్రీ ఎ బి. జె. మజీద్, ఇస్మత్ స్మారక ప్రచురణ సంఘం కార్యదర్శి, వలుగురు సభ్యులు, పండిట్ సూరజ్ ప్రసాద్ మిశ్రా (బీగంపేట) ఆర్థిక మంత్రి డా॥ బెజవాడ గోపాలరెడ్డి.

శ్రీమతి లలితాపాచార్య శ్రీమతి టి. జి. హైమవతి, శ్రీ ఇ జగన్నాథాచారి చూశారు.

రాజా సీల్డు హాకీ పంతొమ్మిదిమంది క్రీడాకారులు బహుమతులను పంచిపెట్టారు.

బాలభటులకు వసతిభవనం

మదనపల్లె సమీపంలో నిర్మించ నిశ్చయం

మదనపల్లి, సెప్టెంబరు 27 : బాలభటులసంఘ ప్రధాన శిబిరం బాలభటుల నివాసగృహం, నిర్మించడానికి, సమీపంలోవున్న రెండు కుండల పాదం ప్రదేశం కొనుందని, అది తగినదని, ఆంధ్రప్రదేశ్ భారత బాలభటసంఘం అధ్యక్షులు కమీషనరు శ్రీ పి. యస్. మధూర్, శ్రీ సిద్ధాంతి, నిర్ణయించారు. వారు ఇటీవలవచ్చినపుడు ఆ స్థలం చూశారు. దగ్గరనే రిజర్వు అడవులు వుండటంకూడా వారికి నచ్చింది.

కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు భవన నిర్మాణానికు ధారిస్తాయి తెలంగాణాలోకూడా ఇలాగే సహకారం నిర్మిస్తారు.

బహదూర్ వారిపేటలో గ్రామ నాయకశిబిరం

కాళ్యాటివగరం, సెప్టెంబరు 23 : జాతీయవిస్తరణ కేంద్రం అధ్యక్షుడు యస్. కె. వి. బహదూర్ వారిపేటలో ద్వితీయ గ్రామనాయకుల శిక్షణశిబిరం యీనెల 16 నుంచి 21 వరకు నిర్వహించారు. శ్రీ కె బాలయ్యనాయుడు, శ్రీ జాగేశ్వరరావు, నిర్వహణ బాధ్యత వహించారు. శ్రీ శ్రీనివాసరావు ప్రారంభంచేశారు. శ్రీ స్వామిరావు అధ్యక్షత వహించారు.

తోటగ్రామపంచాయతీ రోడ్లరాంగులరోడ్డు నిర్మించారు. రెండుబిందులు చదునుచేశారు. శ్రీయుతులు బాలయ్య నాయుడు, యస్. యస్ కె. రాజా, యస్. కొండవల్లి, కృష్ణమూర్తి, వివిధ సమస్యలపై ప్రసంగాలుచేశారు. రోజూ ఆటలపోటీలు, విశేష ప్రదర్శనలు బహుమతులు పంపకం జరిగాయి వ్యవసాయ, ఆరోగ్య, ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

చౌక అంగళ్లు పెట్టాలని పలాసా పంచాయతీ వినతి

పలాసా, సెప్టెంబరు 22 ఆహార ధాన్యాల ధరలు జాబితికి పెరుగుతున్నందున, గ్రామంలో చౌక దుకాణాలు ఏర్పాటుచేసి తక్కువ ధరలకు విక్రయించి సరఫరా చేయాలని పంచాయతీ సంఘం నిన్న సమావేశమై ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది

శ్రీకాకుళం జిల్లాలో రాష్ట్రప్రభుత్వం వచ్చేసాల ఏర్పాటుచేయదలచిన అభివృద్ధి కేంద్రాలలో ఒకటి ఇక్కడ సెలకొల్పాలనీ, ఇందుకు కావలసిన భూములన్నీ గ్రామస్థులు ఉచితంగా ఇవ్వగలరనీ కూడా సమావేశం మనవిచేసింది

యానాంలో మంత్రులకు స్వాగతం

యానాం, సెప్టెంబరు 25: ఆంధ్రప్రదేశ్ రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావు, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ కె వి. నరసింగరావు నిన్న ఇక్కడకు వచ్చారు.

మంత్రులు గౌరవార్థం శిరంగులు శ్రేల్పారు. పోలీసుల వందనసమర్పణం చేశారు. తదుపరి జరిగిన సభకు కాదాపు ఐదువేలమంది ప్రజలు హాజరయ్యారు. పురపాలక సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ వి. రామదాసు మంత్రులకు స్వాగతం చెప్పారు. పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. వేణుగోపాలరావు నాయుడు యానాం పట్టణ శ్రేయంలో నరద నివారణకై ప్రభుత్వం తీసుకోవలసిన తక్షణ చర్యలనుగూర్చి, కోరంగికాల్వలకు నిర్మాణాన్నిగూర్చి వివరించారు. శ్రీ వి. వెంకటస్వామినాయుడు, శ్రీయుతులు వెంకట్రావు, నరసింగరావులకు పద్యరత్నాలు సమర్పించారు.

ప్రజలు ప

ఆస్తులకు లేని పరిమితి భూములకెందుకు?

ప్రమ గోదావరి వ్యవసాయదారుల ప్రశ్న: నీవారినీరు ముందు ఆంధ్ర అవసరాలకే

[స్వకీయ విలేఖరి]

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 27: జిల్లా వ్యవసాయదారుల గోష్ఠి నిన్న శ్రీ జవ్వాది సుబ్బయ్యనాయుడు అధ్యక్షతన జరిగింది. ఇతర రకాల ఆస్తి పన్నులకు గరిష్ఠ ప్రమాణాలు నిర్ణయించనిదే, భూములకు గరిష్ఠ పరిమితులు నిర్ణయించడం తగదని దీనివలన వ్యవసాయాభివృద్ధి క్షీణించగలదని సభ్యులు హెచ్చరిస్తూనికి తెలుపుతూ ఒక తీర్మానం చేశారు.

గోదావరి జలాలను ముందు ప్రాజెక్టులద్వారా ఆంధ్రావసరాలు తీర్చిన తరువాతే మిగులజలాలను మళ్ళించాలని తీర్మానించారు. ఇందుకు, రామపాదసాగరం ప్రాజెక్టులోని లేనిపక్షంలో ఇప్పుడు గోదావరిపై "డాం"ను ధవళేశ్వరం వద్ద కట్టటకు వంతెన తో బాటు నిర్మించాలని సూచించారు.

శ్రీ వై. యస్ యస్. మూర్తి, శ్రీ యుత ఆర్. రావు, ప్రభృతులు తర్వాత మాట్లాడారు.

తాడేపల్లిగూడెం స్టేషనులో ఎయిర్‌కు స్వాగతం

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 26 — కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యు యన్ ఢేబర్ 5 తేదీ మెయిల్‌లో విశాఖగిరిజన ప్రాంతాల పర్యటనకై వెడుతుండగా స్టేషనులో శ్రీయుతులు అల్లూరి బాబీ, తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, యస్. ఆర్. అత్తిలి, ప్రభృతులు కలుసుకుని స్వాగతమిచ్చారు. పూలమాలలు, ఖద్దరు దండలు సమర్పించారు.

శ్రీ ఢేబర్ తమ కృతజ్ఞత తెలుపుతూ గ్రామపంచాయతీల ఆంధ్రులకు మరి మరి అభిమానాలకు హర్షం ప్రకటించారు. నిర్మాణ కార్యక్రమాల అమలుకు సహకరించాలని కోరారు.

చెరువుగర్భాలు పోరంబోకులు సాగు

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 27 — పోరంబోకులు, చెరువుగర్భాలు పూర్తిగా భూమిలేని పేదల కివ్వరాదన్న ఉత్తర్వు అక్టోబరు 31 తేదీ కనకు ప్రకటించనున్నదని అతరువాత దీనిని పొడిగించరాదని శ్రీ కోటి కృష్ణారావు సమ్యా మంత్రి విజ్ఞప్తిచేశారు. ఆక్షేపణలు లేని పోరంబోకు భూములను, చెరువుగర్భాలను పేదవారి కివ్వాలని కోరారు.

గ్లబ్ పాషాకు జోర్డాన్ ఆహ్వానం

బ్రిటిష్ అధికారులకు కూడా పిలుపు

లండన్, సెప్టెంబరు 28 — జోర్డాన్ అరబ్ లీజియన్ మాజీ అధిపతి గ్లబ్ పాషా (జనరల్ పర్ డాక్టర్) ను ప్రాధాన్యమైన తక్షణ త్వరలో జోర్డాన్ రాజు హుస్సేన్ ఆహ్వానించినట్లు డెయిలీ టెలిగ్రాఫ్ వార్తా సంస్థ ప్రకటించినవని పత్రికా వార్తాసంస్థ ఈ రోజున తెలియపరిచింది.

గ్లబ్ పాషాను జోర్డాన్‌నుంచి బహిష్కరించిన తరువాత అరబ్ లీజియన్‌లో పనిచేస్తున్న బ్రిటిష్ సైన్యాధికారులు అందరిని బరతరఫ్ చేయడం జరిగినది. వారు అందరిని తిరిగి పంపమని బ్రిటిష్‌వారు అభ్యర్థించడానికి జోర్డాన్ ప్రభుత్వం నిశ్చయించినట్లు చెయిరూట్ పత్రికలు ప్రచురించిన వార్తలవల్ల తెలుస్తున్నదని పోలియోట్ వార్తాసంస్థ 'టాస్' ప్రకటించింది.

టాస్ ఇంకా ఇలా తెలియపరచింది "బ్రిటిష్ అధికారులను తిరిగి రప్పించడానికి జోర్డాన్ ప్రభుత్వం జరిపిన ప్రయత్నం ప్రజలలో నిరసన కలిగించినది. బ్రిటిష్ అధికారులు తిరిగిరాకపోవడం పిస్తూ, జోర్డాన్ సైన్యానికి చెందిన పలువురు అధికారులు రాజీనామాలు సమర్పించి దలుస్తున్నట్లు ప్రకటించారని చెయిరూట్ పత్రిక 'డెయిలీ టెలిగ్రాఫ్' సూచించినది."

లండన్ జోర్డాన్ సైన్యంలో పనిచేసిన బ్రిటిష్ అధికారులను తిరిగి పంపమని జోర్డాన్ ప్రభుత్వం బ్రిటిష్‌వారిని కోరినట్లు వచ్చిన వార్తలను బ్రిటిష్ విదేశాంగశాఖ ఈ రోజున అధికారికంగా ఖండించినది జోర్డాన్ ప్రభుత్వం బ్రిటిష్‌వారు అవసరం కోరలేదని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు

చైనాకు సుప్రీం సోవియెట్ ప్రతినిధుల ప్రయాణం

మాస్కో, సెప్టెంబరు 28. సుప్రీం సోవియెట్ ప్రతినిధివర్గం నేడు ఇక్కడి విమానాశ్రయంలో పెకింగుకు బయలుదేరారు. చైనా జాతీయ దినోత్సవ ఆహ్వానంపై వారు చైనా వెళ్లుతున్నారని పోలియోట్ వార్తా సంస్థ వెల్లడి చేసింది.

అల్జీరియా స్వాతంత్ర్య సమరం

బలపరచమని ఆసియా దేశాలకు విజ్ఞప్తి

కరాచి, సెప్టెంబరు 28 "యూరోపు దేశాలవారందరూ హంగేరి ప్రజల పోరాటం బలపరుస్తున్నట్లుగానే ఆసియా దేశాలు అన్నీ కలసి అల్జీరియా ప్రజలు స్వాతంత్ర్యంకొరకుసాగిస్తున్న పోరాటాన్ని బలపరచా"లని అల్జీరియా జాతీయవిమోచన పక్షప్రతినిధి వన్ వాయుపుడు డాక్టర్ లామిన్ డెబాగీ ఈ రోజున విజ్ఞప్తిచేశారు.

డాక్టర్ డెబాగీనే ఇంకా ఇలా ప్రకటించారు: "అల్జీరియా ప్రజలతో సాగిస్తున్న పోరాటంలో ఫ్రెంచిప్రభుత్వానికి నాటో యూరోపుదేశాలు, అమెరికా తోడ్పడుతున్నవి అల్జీరియాలో ఫ్రెంచివారి రాక్షస పరిపాలన నిలబెట్టడానికి వారు సహాయం చేస్తున్నారు

"అల్జీరియాలో సైన్యాలు ఉండడానికి ఫ్రాన్స్ రోజుకు 20 లక్షల పౌండ్లకు పైగా ఖర్చుచేస్తున్నది ఫ్రెంచి సైన్యాలు ఇంతవరకు అయిదు లక్షల మంది అల్జీరియనులను చంపి పారేశారు."

డాక్టర్ డెబాగీ కి అసియా లో పర్యటిస్తున్నారు.

అర్కాన్సాస్‌లో కేంద్ర సైన్యాల ఉపయోగం

అమెరికా అధ్యక్షునివ్యాఖ్య

న్యూహేవన్ (కోడ్ ద్వీపం), సెప్టెంబరు 28: అర్కాన్సాస్‌లో లిటిల్ రాక్‌లోని పాఠశాలల్లో జాతి విచక్షణ అంతంచేసే విధానం శాంతియుతంగా అమలు జరిగేటట్లు చూడడానికి కేంద్ర సైన్యాలను పంపకపోతే "అరాజకానికి తెర ఒగిసట్లు ఉంటే"దని అమెరికా అధ్యక్షుడు శ్రీ డి డి ఐసెన్‌హోవర్ ఈరోజున స్పష్టపరచారు.

అమెరికా సెనెట్ సభ్యుడు శ్రీ రిచర్డ్ బి. రసెల్ (డెమొక్రాట్—జార్జియా) అధ్యక్షుడు కేంద్ర సైన్యాలను ఉపయోగించడాన్ని హిట్లర్ తన జాతి సైన్యాలను ఉపయోగించడంతో పోల్చారు. ఈ సందర్భంలో శ్రీ రసెల్ కు తంతిద్వారా పంపిన సందేశంలో శ్రీ డి డి ఐసెన్‌హోవర్ ఇలా చెప్పారు "మన సైన్యాలను హిట్లర్ సైన్యాలతో మీరు ఎలా పోల్చగలిగారో నాకు ఏమాత్రం అర్థంకాకుండా లేదు.

"ఒక సందర్భంలో దాక్షిణ్యం లేని నియంత కోరికలు పాటించవలసి, అన్యాయ పూనకపు సైన్యాలను ఉపయోగించడం జరిగినది. ప్రస్తుతసందర్భంలో స్వతంత్ర ప్రభుత్వసంస్థల రక్షణకు సైన్యాలను ఉపయోగించడం జరిగినది

ఈ సందర్భంలో నేను ఆశ్చర్యపడకుండా ఉన్నట్లయితే పరూ ఖ్యులు విచ్ఛిన్నమై ఉండేవి."

పాఠశాల మానివేస్తే బాగా ఉంటుంది

లిటిల్ రాక్ (అర్కాన్సాస్) సెప్టెంబరు 28 ఇక్కడి ఉన్నతి పాఠశాల మూసివేస్తే చాలా బాగావుంటుందని అర్కాన్సాస్ గవర్నరు శ్రీ ఓర్వాల్ ఫోబస్ ఈరోజున చెప్పారు

ఈ పాఠశాలలో నీగ్రో విద్యార్థులు చేరకుండా నిరోధించడానికి ఆయన రాష్ట్ర సైనికదళాన్ని ఉపయోగించారు. తరువాత తిరుగాట అధ్యక్షుడు పంపిన కేంద్రసైన్యాలు కాపలావుండి నీగ్రో విద్యార్థులను ఈ పాఠశాలలో చేర్చినవి

పాఠశాలలో చదువుకొంటున్న శ్వేతజాతి విద్యార్థుల తల్లులసంఘ ప్రతినిధివర్గం ఈరోజున గవర్నరును కలుసుకొని, 'పాఠశాల మూసివేసి, కొత్త యాజమాన్యంక్రింద తిరిగి తెరవమని కోరారు

"పాఠశాల మూసివేస్తే బాగా నే ఉంటుంది. అయితే కేంద్రసైన్యాలు తుపాకులు చూపి, నీగ్రో విద్యార్థులను పాఠశాలలో చేర్చగలిగితే, పాఠశాలను తిరిగి తెరవగలరేమో" అని కూడా శ్రీ ఫోబస్ చెప్పారు

భివాండీ విమానప్రమాద వివరాలు

బొంబాయి, సెప్టెంబర్ 28 — భివాండీకి ఎనిమిదైళ్ళదూరంలో మొన్న కూలిపోయిన విమానం ఒక జెకోస్లావేకియాపండ్రదనీ, యీ ప్రమాదంలో మరణించినవారిపేర్లు శ్రీ సతీశ్ కె అగర్వాల్ (ఢిల్లీ), విమాన చోదకుడు కెప్టెన్ పి యస్ రంగన్, సహచోదకుడు శ్రీ రాంక్రిష్ణఖంజేల్వారా అనీ గుర్తించారు

ఈ విమానం భివాండీకి సమీపంలోని దట్టమైన అరణ్యంలో కూలిపోతూ, ఒక చెట్టును కొట్టుకొని ముక్కలుముక్కలై పోయిందని, యీ దృశ్యాన్ని చూచిన ఆటవికులు ఉద్యోగి శ్రీ జి. వి. పాండే పూరీ చెప్పారు. మృతులకళేబరాలు ఒక దానికొకటి 200 గజాలదూరంలో కనిపించాయి.

దక్షిణ ప్రాంతంలో ఒకే భూసంస్కరణ

(1 వ పుట తరువాయి)

చాలని కిందటి సమావేశంలో దక్షిణ ప్రాంతీయ మండలి నిర్ణయించింది ఆ పంథంలో ఎవరెవరు సభ్యులుగా ఉండవలసిందీ నిర్ణయించడానికని ఆ అంశాన్ని కూడా చేటి సమావేశం కార్యక్రమంలో చేర్చారు

"తమిళగా దక్షిణప్రాంతీయమండలి కంతటికీ కలిసి ఉమ్మడిగా ప్రత్యేక (రిజర్వు) పోలీసుబలగాన్ని ఏర్పాటు చేసే అంశాన్ని మండలి దృష్టికిమదరాసు ప్రభుత్వం తెచ్చింది ప్రస్తుతం ప్రతి రాష్ట్రంలోనూ ప్రత్యేక సాయుధ పోలీసుదళం ఉన్నది. ఇందులో కొంతభాగాన్ని అవసరపరిస్థితులలో వినియోగించేందుకు అటిపెడారు రిజర్వు పోలీసుదళం సందర్భంలో వివిధ రాష్ట్రాలమధ్య సహకారం - తగిన ఏర్పాట్లూ కుదిరితే అవసరపరిస్థితులలో వినియోగానికని ప్రత్యేక సాయుధ పోలీసుదళంకోసం ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం అంత ఎక్కువ ఖర్చు చేయకలసిన అవసరం ఉండదు"

"రాష్ట్రాలపునర్ వ్యవస్థీకరణ సంఘం నిర్ధారణల ప్రకారం ఒక రాష్ట్రంలో నియమించే న్యాయమూర్తులలో మూడవ వంతు న్యాయమూర్తులను ఆ రాష్ట్రానికి సంబంధింతని ఇతరప్రాంతాలవారిని నియమించే పంగతి ఆలోచించవలసినదిగా కోరుతున్నాను. దేశం మొత్తంమీద — ఒక ప్రాంతానికి చెందిన ఉద్యోగులను ఇతరప్రాంతంలో నియమించే పద్ధతి వల్ల - ఉద్యోగుల మార్పిడి పద్ధతివల్ల - ప్రస్తుతపరిస్థితులలో కొన్ని చిక్కులు రావచ్చు అందువల ప్రారంభంగా మండలాలలో ఈ పద్ధతిని అమలుజరిపి చూస్తే బాగుంటుందేమనుకుంటున్నాను ఇటీవల జరిగిన రాష్ట్రాల న్యాయశాఖ మంత్రులసమావేశం నిర్ణయాలనుకూడా మా దృష్టికి తెస్తున్నాను. ముఖ్యంగా న్యాయ సాధనాలలో వలుగుతున్న పనిని త్వరగా తెచ్చుటే సమస్య ఆ సమావేశంలో పరిశీలనకు వచ్చింది హైకోర్టులలో దావాలుఅలస్యమైతే న్యాయనిర్వహణలో ప్రజల నమ్మకం సడలుతుంది అందువల్ల రాష్ట్రప్రభుత్వాలు ఆయా హైకోర్టులలో పని త్వరితత్వరగా తెమలడానికి అవసరమైన ఏర్పాట్లుచేసేందుకు వీలుగా హైకోర్టుల పనిని జాగ్రత్తగా కనిపెట్టి చూస్తూండడం అవసరం. న్యాయస్థానాలలో వలుగుతున్న పనిని త్వరగా తెమల్చి పని త్వరగా జరిపించడానికి వినియోగపడే కొన్ని సూచనలను రాష్ట్రాల న్యాయశాఖ మంత్రులసమావేశంఆమోదించినసంగతి మీకు తెలుసు తిమతిమ హైకోర్టులను సంప్రదించి ఆయా సూచనలను రాష్ట్రప్రభుత్వాలు అమలుజరుపుతవని ఆశిస్తున్నాను"

"చాలా ముఖ్యమైన అంశాలను మనం పరిశీలించవలసి వున్నది. ఆయా సమస్యల పరిష్కారానికి దక్షిణ ప్రాంతీయ మండలి దోహదపడుతుందని ఆశిస్తున్నాను."

పటాస్కర్ నివేదిక

ఆంధ్ర ప్రదేశ్‌లోని తిరుత్తణి, పుత్తూరు తాలూకాలలో కొన్ని ప్రాంతాలను మదరాసు రాష్ట్రానికి మార్చి, మదరాసు రాష్ట్రంలోని పొన్నేరి, తిరువళ్ళూరు, కృష్ణగిరి తాలూకాలలోని కొన్ని గ్రామాలను ఆంధ్ర రాష్ట్రంలో కలపాలి.

"వా ప్రతిపాదన పర్యవసానంగా తిరుత్తణితాలూకాలో చాలా భాగం మదరాసురాష్ట్రానికి మారినా, పొన్నేరి తాలూకాలో దాదాపు పంద గ్రామాలూ, తిరువళ్ళూరు తాలూకాలోని-అంతకంటే కొంచెం ఎక్కువ భాగం ఆంధ్రప్రదేశ్‌కు లభిస్తుంది ఈ మార్పువల్ల ఏ రాష్ట్రమునుకూడా తన భూభాగంలో ఏమంత ఎక్కువ భాగాన్ని కోల్పోదు"

"ప్రధానంగా భాషా సూత్రం పై ఆధారపడిరాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. తమిళ ప్రాంతంలో అక్కడక్కడవున్న కొన్ని తెలుగు ప్రాంతాలన్నీ ఆంధ్రకు లభిస్తవి"

"తిరుత్తణి తాలూకాలో తమిళులు ఎక్కువగావున్న ప్రాంతం ఈ సవరణవల్ల తమిళులకు లభిస్తుంది ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు ఆప్రాంతాన్ని ఆంధ్రలో చేర్చారు"

"హోసూరు పడమర పరిహద్దుప్రాంతం చివరంతా మూడు భాషలవారున్న ప్రాంతం అదిఆంధ్రప్రదేశ్‌ను ఆనుకొనిలేదు మూడుభాషలవారున్న ప్రాంతాల సమస్యను ఎట్లా పరిష్కరించాలనే అంశంపై ఆంధ్ర, మదరాసురాష్ట్రాల మధ్య ఒప్పందమేమీ లేదు. మూడు భాషలవారున్న ప్రాంతం భవిష్యత్తుకు సంబంధించిన వివాదాన్ని.- దానికి సంబంధించిన మూడుప్రాంతాలవారూ పూనకొనినప్పుడుమాత్రమే పరిష్కరించాలి

"హోసూరు ఆంధ్ర ప్రాంతం అనే వాదనలోని సహజమైన బలహీనతను ఆంధ్ర ప్రభుత్వమూ, ఆంధ్రులు గ్రహిస్తారని అనుకొంటున్నాను ఆ వివాదాన్ని తేమ పరిష్కరించక పోవడానికి కారణాలను ఇదివరకే వివరించాను"

"ఈ నివేదికను ఆమోదించవలసినదిగా ఆంధ్ర మదరాసు రాష్ట్రాల ప్రభుత్వాలనూ, ప్రజలనూ కోరుతున్నాను ఈ నివేదికను వారు ఆమోదిస్తే దక్షిణ భారతంలో భాషా వివాదాల అధ్యాయం ముగిసి - ఇంతకంటే ముఖ్యమైనదైన - తమ తమ ప్రాంతాల అభివృద్ధికి వారు శ్రద్ధ వహించే అవకాశం లభిస్తుంది"

శ్రీ పటాస్కర్ నివేదిక ప్రకారం తిరుత్తణి పట్టణంతో సహా తిరుత్తణి తాలూకాలో 320 చదరపుమైళ్ల ప్రాంతం మదరాసు రాష్ట్రానికి మారుతుంది; చెంగల్పట్టు జిల్లాలోని పొన్నేరి, తిరువళ్ళూరు తాలూకాలలోని 314 చదరపుమైళ్ళ ప్రాంతం ఆంధ్రప్రదేశ్‌కు మారుతుంది

గ్రామాల వారీగా చెప్పుకుంటే పొన్నేరి తాలూకాలో దాదాపు పంద గ్రామాలూ, తిరువళ్ళూరు తాలూకాలో ఎనభై గ్రామాలూ ఆంధ్ర ప్రదేశ్‌లో చేరుతవి.

చెంగల్పట్టు జిల్లాలోని అరణియార్ ప్రాజెక్టు దానికింద సాగయ్యే 12 గ్రామాలూ ఆంధ్రప్రదేశ్‌లో చేరుతవి పుత్తూరు తాలూకాలోని ఒక గ్రామాన్ని మదరాసు రాష్ట్రంలో చేర్చవలసినదిగా శ్రీ పటాస్కర్ సూచించారు

కృష్ణగిరి తాలూకాలోని పవనపల్లి ఫిర్కా, పేలంజిల్లాలోని హోసూరు తాలూకాకు ఆంధ్రుల హక్కును శ్రీ పటాస్కర్ మొదటి నివేదికలో తోసివేశారు అయితే హోసూరు తాలూకాలో తెలుగువారు అధిక సంఖ్యాకులుగా వున్న మూడు గ్రామాలను ఆంధ్ర ప్రదేశ్‌కు మార్చవలసినదిగా అనుబంధ నివేదికలో శ్రీ పటాస్కర్ సిఫార్సుచేశారు

పరిహద్దు వివాదాల పరిష్కారం సందర్భంలో పరిశీలకుడు ఇటీవల తియారుచేసిన నివేదికలోనూ శ్రీ పటాస్కర్ అ మోదించి తన నివేదికకు ఆధారంగా పరిగణించారు.

తిరుత్తణిలో నిరసన

తిరుత్తణి, సెప్టెంబర్ 29: రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం సిఫార్సులు నేడు వ్యాప్తంగా అమలు జరిపేవరకు పటాస్కర్ నివేదిక అమలు కాయిదా వేయాలని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు ఆంధ్రదక్షిణ పరిహద్దు సంఘం కార్యదర్శి శ్రీ సి చిరంజీవులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మద్రాసు ప్రభుత్వం పంపించిన చిత్రపటం, జనాభా లెక్కలు, ఆధారం చేసుకున్న శ్రీ పటాస్కర్‌కు ఆంధ్ర ప్రభుత్వం పరిశీలన చిత్రపటం, లెక్కలు, చూపనంగుకు అందోళన తెలిపారు.

నివేదిక ఆమోదం వారి వివాదాన్ని పట్టణ ప్రజలు నిరసన తెలిపి హర్తాళు చేశారు. స్వ. వి.

కామన్వెల్త్ ఆర్థిక మంత్రుల సమావేశం ప్రారంభం

సన్నిహిత ఆర్థిక సంబంధాల ఏర్పాటుకోసం పరిశీలన

మాంగ్ ప్రెంబ్లంట్, సెప్టెంబరు 28 కామన్వెల్త్ దేశాల ఆర్థికమంత్రుల వార్షికసమావేశం నేడు ఇక్కడ ప్రారంభమైంది. ఈ సమావేశంలో 11 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. కెనడా ఆర్థికమంత్రి తక్కిన మంత్రులకు స్వాగతం చెప్పారు. కామన్వెల్త్ దేశాలమధ్య సన్నిహిత ఆర్థిక సంబంధాల ఏర్పాటుకు ద్వితీయ అట్టావా సమావేశం జరగాలన్న కెనడా ప్రధాని జాన్ డిఫెన్‌బేకర్ సూచనను వీరు పరిశీలిస్తారు.

స్టెర్లింగ్ ప్రాంతంలోని కొన్ని దేశాల ఆర్థికపరిస్థితిని కూడ ప్రథమంగా పరిశీలించారు ఈ సమావేశం మంగళవారంవరకూ జరుగుతుంది కెనడాలో అధిక గోధుమ ఉత్పత్తి, విదేశాల స్వేచ్ఛావ్యాపారప్రాంతం దుర్భాటు, భారతి ద్వితీయప్రణాళికకు సహాయం మొదలైన విషయాలనుకూడా వీరు పరిశీలిస్తారని అనుకుంటున్నారు.

ఈ సమావేశంలో ఆస్ట్రేలియా ఉపప్రధాని పర్ ఆరర్ ఫాడేన్, బ్రిటిష్ ఆర్థికమంత్రి శాండీస్, భారత ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి, పాకిస్థాన్ ఆర్థికమంత్రి సయీద్ అహ్మద్ ఆలీ, కెనడా ఆర్థికమంత్రి డోనాల్డ్ ఫ్లెమింగ్ ప్రభృతులు పాల్గొన్నారు.

ఈ సమావేశం జరగడానికి ఒకగంట ముందు శ్రీ కృష్ణమాచారి ఇక్కడకు కారులో మాంచెస్టర్ నుండి వచ్చారు వాషింగ్టన్‌లో ఋణం లభ్యమైందా అన్న ప్రశ్నకు ఫలితంగా సమాధానం ఇస్తూ, డబ్బు సంపాదించడం అంత తేలిక కాదన్నారు.

ఇక్కడినుండి తిరిగి న్యూయార్కుకు వెడతానన్నారు

భారత ఎగుమతుల అభివృద్ధిపై పరిశీలన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28 బ్రిటన్, ఇటలీ, యుగోస్లావియా, హంగరీ, జెకోస్లావేకియాలకు ముఖ్యంగా ఖనిజాలు, మిల్లు, చేనేత వస్త్రాలను అధికంగా ఎగుమతిచేసేవిషయాన్ని పశ్చిమ జర్మనీలో పర్యటిస్తున్న భారత ప్రతినిధివర్గంలోని సభ్యులుపరిశీలిస్తారు పశ్చిమజర్మనీనుండి వీరు ఆయా దేశాలకు బయలుదేరతారు. కోపెన్‌హాగన్‌లో భారత వస్తువుల విక్రయశాలను కొల్పే విషయాన్ని కేంద్ర పారిశ్రామిక వాణిజ్యశాఖ ఉపకార్యదర్శి శ్రీ బి. ఆర్. భోరా చూస్తారు ఈ విక్రయశాల ఏర్పాటువిషయాన్ని ఈ సంవత్సరం ప్రారంభంలో భారతదేశానికి వచ్చిన డెన్మార్క్ ప్రతినిధివర్గం సూచించింది

ఆంధ్రుల వాంఛ నెరవేరింది

(1 వ పుట తరువాయి)

తొలగించి న్యాయాధికారులన్నింటికీ ఒక జాబితాకాదాని సన్నిహితం చేసే ఉద్దేశంతో ప్రాంతీయమండలివిచ్చాటు చేయడం జరిగింది ఇంతవరకూ లభించిన వివరాలు ప్రకారం దక్షిణ రాష్ట్రం, ఆంధ్రప్రదేశ్ పరిహద్దుల వివాదాలను త్రీయుతులు కొమరాజీ, సంజీవరెడ్డిగారలు పరస్పరం పరిష్కరించుకోవడం సంతోషం-వాస్తవిక దృష్టితో వ్యవహరించినందుకు వారిద్దరిని నేను అభినందిస్తున్నాను ఆ విధంగా ఈసమస్యను పరిష్కరించిన ప్రాంతీయమండలి పరిష్కరించింది"

ఇట్లాగే ఇతర సమస్యలు కూడా

"జలగీయాలను, విద్యుచ్ఛక్తి తయారుచేయడానికి వినియోగపడే వనరులనూ కూడా ఇదేవిధంగా అన్నిరాష్ట్రాలకూ ప్రయోజనం కలిగేట్టు వినియోగించుకోవలసి తీసుకురావాలి. అల్పసంఖ్యాక భాషావర్గాల వారికి ఏవిధమైన ఇబ్బందులుకలగరాదు. వారి హక్కులకు తగినన్ని రక్షణలు ఏర్పాటు చెయ్యాలని ప్రాంతీయమండలి నిర్ణయించింది. భారతీయ పౌరులందరికీ సమానావకాశాలను ఇవ్వాలి. అభ్యున్నతి పథంలో సమంగా పురోగమించడానికి యత్నిస్తున్నాం. అయితే వాటిని పరిదిద్దుకొని పరస్పర సహకారంతో పురోగమించాలి"

మనోనిబ్బరం కావాలి

రామనాడ్ జిల్లాలో ఇటీవల జరిగిన సంఘటనలను ప్రస్తావించి, అక్కడ దౌర్జన్య శక్తులు పాటకురించి పండుకు పండితి పంత్ విచారం ప్రకటించారు. ఇంకా ఇట్లా చెప్పారు: "మానవుడికి మనోనిబ్బరమూ, ఆత్మశాంతీ కావాలి శాస్త్రజ్ఞులకు లాంగిపోయి యుక్తాయుక్తవివేచన జ్ఞానాన్ని కోల్పోవాడు ఉత్తర, దక్షిణ భారతదేశాల సంస్కృతికి హైదరాబాదు కూడలిస్థానం. ఉస్మానియా విశ్వవిద్యాలయం-అందులో హింగి నేర్పనివ్వండి ఉర్దూలో పాఠాలు బోధించనివ్వండి-తెలుగు విశ్వవిద్యాలయమే కాని వ్వండి - హైదరాబాదు ప్రత్యేకత, వింతలతుగాలు మాత్రం ఇక ముందు కూడా ఉండాలి."

- "ప్రజలు క్రమశిక్షణతో వ్యవహరించాలి చట్టాలను తు చ తప్పకుండా అనుసరించి వ్యవహరిస్తేనే గాని ప్రజాస్వామ్యం చక్కగా పనిచేయదు సత్యం, అహింసల సిద్ధాంతాల ప్రకారం మనస్సు లన్నింటినీ పరిష్కరించుకోవాలి మైనూరులో జరిగిన గ్రామదాన మహాసభలో ఇంగుకు సంబంధించిన కారందరూ అంగీకరించారు. దౌర్జన్యం సంగతి హైదరాబాదుకు బాగా తెలుసు—దౌర్జన్య శక్తులను నివారించాలి"

ధైర్యమూ-నిగ్రహమూ కావాలి

కొండవ పందవస్త్ర ప్రణాళిక సంగతిని ప్రస్తావించి పండితి పంత్ ఇట్లా చెప్పారు "ధైర్యమూ, నిగ్రహమూ ఉంటే ఎన్నికష్టాలనైనా అధిగమించగలము నిజేశాలనుంచిరావ్వే దిగుమతులపై ఆధారపడకూడదు. ఇంకా ఎక్కువ పంటలను పండించి ఇంకా ఇంకా ఎక్కువ వస్తువులు తయారుచేయడానికి శ్రద్ధవహించండి నిరాధారంగా జీవించాలి అవసరమైన వాటిని మాత్రమే వినియోగించడం ప్రజలు నేర్చుకుంటే వస్తువుల కొరతఅనేదే రాదు నిరుద్యోగాన్ని తొలగించి, ఇంకా బాగా అభివృద్ధి చెందవలసిన ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి చెందడానికి కాయకష్టులు ప్రయత్నించాలి మన మందరమూ కష్టపడి పనిచేసి పరస్పర సద్భావం పెంపొందించుకోవాలి మనదేశాన్ని బాగు చేసుకోవాలంటే మన ఉన్నతి సంప్రదాయాలను విస్మరించరాదు"

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28 భారత, జపాన్ దేశాలు, పరస్పరం, తమ తమ పౌరులకు, వర్తక వ్యాపారాలు, కొన్ని వస్తువులకు అనుమతిస్తూ 1952 లో చేసుకున్న ఒప్పందాన్ని యీ సంవత్సరాంతం వరకు పొడిగిస్తూ భారత ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

కాంగ్రెసువారు దేశం కోసం పనిచేయాలి

(1 వ పుట తరువాయి)

తెమ్మనుని ఇండోనేషియా, బొరియాలలో శాంతిభద్రతకు చేతనైనది చేశాం నిరుద్యోగం, దారిద్ర్యం, అవిద్య, నిర్మూలించి నవభారతం నిర్మిస్తే విశ్వశాంతికి, పురోభివృద్ధికి మరింత దోహదమిచ్చినట్లు కాగలదు ఇది ప్రజలలో వ్యక్తి నిర్దేశించవలసిన విశ్వాసం"

పరస్పరంఅర్థంచేసుకోవాలి

"క్రమేణ కొన్ని దశల ద్వారా హైదరాబాదు ఒక విశాలమైన రాష్ట్రానికి రాజధానిఅయింది ఆంధ్రప్రజల హృదయాలు ఆనందంతోను, ఆశతోను నిండివున్నాయి వివిధ ప్రాంతాలమధ్య పరస్పర సహకారం, అర్థంచేసుకోవడం, తక్కవలే ఏ ఆశలు నెరవేరవు".

"భారత సమన్వయం కాదు ప్రజలలో ఉత్సాహం కావాలి. అయితే రామరాజ్యపురం కల్లో ఊలకు కారణమైన ఉద్రేకాలు, ఉత్సాహం, వంటివి ఎంతమాత్రం హర్షణీయంగాదు. ఇది అప్రతిష్ఠ తెస్తాయి మహాత్ముడు ప్రబోధించినట్లు జాతి, మత, కుల విభేదాలను విస్మరించాలి స్వాతంత్ర్యంరాగానే కాంగ్రెసువారి బాధ్యతలు తీరలేదు. ప్రభుత్వం చెబుట్టడంతో దారిద్ర్యం, నిరుద్యోగం, అవిద్య, నిర్మూలనా బాధ్యతలు కాంగ్రెసు స్వీకరించింది. అన్ని సంపదలు ఇందుకు వినియోగం చేసుకోవాలి ఇతరుల సహాయంకూడా కోరకచ్చు ప్రత్యేక ప్రణాళిక నిర్దేశించినవాటిని సాధించాలి ద్వితీయ ప్రణాళికపట్ల ఇక మనం శ్రద్ధకలిగించాలి."

స్వదేశీఉద్యమం మళ్లీ సాగాలి

"ఒకవాడు స్వదేశీ ఉద్యమం ఉధృతంగాసాగింది అదేవిధంగా యీనాడు కూడా స్వదేశీ వస్తువులకే కావాలి. పాడుపుగా లభ్య చేయాలి దుబారా మానాలి. చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం జయప్రదం కావాలి. కాంగ్రెసు కార్యకర్తలు చేయవలసినది చాలా వున్నది దళాలు, విలాసాలు, మాని నిర్మాణాత్మక కార్యక్రమాలు స్వీకరించి ప్రజలకు ప్రణాళికపట్ల అవగాహనగా చేయాలి నిష్పాక్షికంగా సేవకులన్న కాంగ్రెసు కార్యకర్తలు పోగొట్టుకున్నారని ఒక భావం ప్రబలింది. ఆదరణ ద్వారా యీ భావాన్ని నిర్మూలించాలి. రప్పా మనకు ఒక చక్కని పాఠం చేర్చగలదు. విప్లవాలు, అంతర్యుద్ధాలు, తిట్టుకుని, 30 ఏండ్లలో ప్రపంచం అ క్కడదూకాండి అభివృద్ధిని ఆ ప్రజలు సాధించగలిగారు

"సంస్థకు, ప్రజలకు, శ్రద్ధగా సేవచేసి కాంగ్రెసును బలపరచాలి తిమ్మ పక్షపాత, నియమబద్ధజీవితం, ద్వారా జీవితపర్యంతాలుగా ప్రజలందరినీ భాగస్వాములుగా చేయడానికి కాంగ్రెసువాదులు తోడ్పడాలి"

"కాశ్మీరు భారత అంతర్భాగం ఆ విషయం ఆ ప్రజలే ఎన్నడో తేల్చివేశారు. కాశ్మీరీలతో మనకు గల బంధాన్ని ఛేదించడానికి ప్రయత్నాలు రాజ్యాలు ఏవి ఏంచేయజాలవని ప్రయత్నించినా మనం ముక్తకంఠంతో ఎదిరించాలి నిదమైన లక్ష్యాల సాధనకు మతాన్ని అడ్డుగా పెట్టుకుని పాకిస్తాన్ జాటకూనికుంటా చూడాలి"

శ్రీ నూకల బారోత్తమరెడ్డి వందన సమర్పించారు

పి॥ బెంగాల్ బ్యాంకు ఉద్యోగుల సమ్మె

కలకత్తా, సెప్టెంబరు 28: పశ్చిమ బెంగాల్ బ్యాంకు ఉద్యోగులు సమ్మె ప్రారంభించి నేటితో 11 రోజులైంది సమ్మె చేస్తున్న ప్రైవేటు బ్యాంకు ఉద్యోగులపట్ల సానుభూతినూచకంగా స్టేట్ బ్యాంకు ఉద్యోగులలో చాలా మంది నేడు కలం సమ్మె చేశారు.

ప్రజలకు చిక్కులు కలగకేయడం ఉద్యోగుల అభిమతంకాదనీ, కానీ తమ పరిస్థితులవల్ల సమ్మెచేయడం తప్పలేదనీ అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘాధ్యక్షుడు శ్రీ ఎ. సి. కక్కర్ అన్నారు. కలకత్తా బ్యాంకు ఉద్యోగుల

అణ్వస్త్ర పరీక్షలు వద్దని సమ్మె

వేల్సు కార్మికుల నిర్ణయం

పోర్టుచాల్ (దక్షిణ వేల్సు), సెప్టెంబరు 27 అణ్వస్త్రాల నిర్మాణానికి, ఉదజని బాంబుల పరీక్షలకు విరుద్ధంగా సమ్మెచేసే ప్రతిపాదనకు అనుకూలంగా దక్షిణ వేల్సులోని బొగ్గుగనులలో పనిచేసే యువజనులు ఈ రోజున ఓటుచేశారు.

ఇక్కడ జరుగుతున్న వార్షిక యువజన సమావేశంలో పాల్గొంటున్న 118 బొగ్గుగని కార్మిక సంఘాల ప్రతినిధులు "అణ్వస్త్రాల నిర్మాణానికి, పరీక్షలకు విరుద్ధంగా సమ్మె ప్రారంభించే ప్రతిపాదన" బలపరిచే తీర్మానాన్ని ఆమోదించారు

గుండె దగ్గు
శ్వాసమనమునకు
పెప్సును
సేవించుడు

దగ్గుతో జలుబులు, గొంతు నొప్పులు, కొమ్ము పడిపోయిన ఇన్ఫ్లుయంజా జ్వరాలకరమలు, పెప్సోడెంటు శమనకర గొంగళి పేయుడు పెప్సోలిన శమనకర కొవర పొరమలు, త్వరగా దగ్గంతను అపుడు మంతో గొడిన వాపును రసాయన మెదర్చును జ్వరాపకర క్రిములను దంపుడు ఉపశి తత్తులను గొంతును శమపర్చును శాశ్వత పెప్సోడెంటు రసాయనాలు పిప్పులు పెద్దలు కూడ పేపంత పర్చును, ఇంద పోలికల ఓషధులు లేవు

PEPS
పెప్సు
గొంతు మరియు గుండెకు
అంటిసెప్టిక్ మిశ్రమం
PPY-42-TEL

హోల్ సేలర్లు: దాజా & కంపెనీ, లిమిటెడ్, సైనప్పాయికోటి వీధి, మద్రాసు-8.

కాశ్మీరు వివాదం

బర్మాప్రధాని ఆశాభావం

రంగూన్, సెప్టెంబరు 27 బర్మా ప్రధాని యూనూ ఈరోజున ప్రతినిధుల సభలో ప్రసంగిస్తూ కాశ్మీరు వివాదం గురించి ఇలా చెప్పారు:

"కాశ్మీరు వివాదం గురించి రెండు మాటలు చెప్పాలను కుంటున్నాను ఈ వివాదం అపరిష్కృతంగా ఉండడం చాలా శోచనీయమైన విషయం మన పొరుగున ఉన్న రెండుదేశాలు (భారతదేశము, పాకిస్తాన్) ఇంతటి కక్ష వహించి వాదులాడు కొనడం మనకు చాల విచారంగా ఉన్నది. ఈవివాదం మూలంగా మన ప్రాంతంలో భిన్నరకపు భంగంకలిగే ప్రమాదం ఏర్పడడం వల్ల ఇది మనకు ఆందోళనకూడా కలిగిస్తున్నది.

అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ ఈవివాదం పరిష్కరించడానికి ఒక మార్గం కొనరించకపోవడం మనకు చాల విచారం కలిగిస్తున్నది ఆ ఉభయదేశాల క్షేమం దృష్ట్యా మాత్రమేగాక వాటికి పన్నిహితమైన మిత్రదేశాలు కూడ ఆ దేశాల క్షేమం దృష్ట్యా కూడా మనం రస్యంతో ఈవివాదం పరిష్కరించుకొనడానికి ఒక మార్గం లభిస్తుందనే మనం ఇంకా ఆశిస్తున్నాము.

ట్యునీషియాకు ఆయుధాలు:

వాషింగ్టన్, సెప్టెంబరు 27 ట్యునీషియా తనకు బలమైన ఆయుధాలు సేకరించుకొనడంలో ఆ దేశానికి తోడ్పడాలని అమెరికా కోరుకున్నదని విదేశాంగశాఖ ప్రతినిధి శ్రీ లింకన్ వైట్ గత రాత్రి ప్రకటించారు

అయితే ట్యునీషియాకు బలమైన ఆయుధాలు ఏ విధంగా లభ్యం అయ్యేది తనకు తెలియదని, ఇతరదేశాలు సరఫరా చేయవచ్చునని శ్రీ వైట్ చెప్పారు

ఇతరదేశాలు ట్యునీషియాకు కావలసిన ఆయుధాలు అన్నీ సరఫరా చేయు శక్తిగలిగి, ఆ లోటు భర్తీచేయడానికి అమెరికా తోడ్పడవచ్చునని ఆయన అభిప్రాయపడ్డారు

ట్యునీషియాకు ఆయుధాలు సరఫరా చేయడానికి తూర్పు ఇటలీ అంగీకరించినది.



సహకార శాఖామంత్రి శ్రీ మెహదీనవాజ్‌కు గతవారం ఆంధ్ర చేనేత సహకార సంఘ కార్యాలయంలో సభ్యుడు శ్రీ ఇ వీరభద్రరావు చిత్రపటాన్ని సమర్పించారు

విజయవాడలో సహకార మంత్రి శ్రీ మెహదీనవాజ్ అంధ్రసహకార మార్కెటింగు సమాఖ్యకు ప్రారంభోత్సవం చేశారు + విజయశ్రీ శ్రీ కె సుబ్రహ్మణ్యం నాయుడు ఉపన్యసిస్తున్నారు వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ మెహదీనవాజ్ ప్రక్కన శ్రీ కిక్కిన వెంకట్రత్నం

సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు విజయవాడలో ఆంధ్ర చేనేత సహకార సంఘ కార్యాలయ సిబ్బంది క్లబ్బులో శ్రీ దాసెర్ల రమాకాంతరావు చిత్రపటాన్ని ఆవిష్కరించారు

హంగేరి వ్యవహారాల్లో అమెరికా జోక్యం

చైనాప్రధాని ఖండన

హాంకాంగ్, సెప్టెంబరు 27 హంగేరి ఆంతరంగిక వ్యవహారాలలో అమెరికా జోక్యం చేసుకొనడం తేరమని, దానివి పిఫుల్స్ చైనా ఖండిస్తున్నదని చైనా ప్రధాని శ్రీ చౌఎన్‌లై నేటి రాత్రి పెకింగులో చెప్పారు

హంగేరి ప్రధాని శ్రీ జానోస్ కాదర్ నాయకత్వం క్రింద సోవియట్ కు వచ్చిన హంగేరి ప్రభుత్వ ప్రతినిధి వర్గం గౌరవం చేసిన విందులో ప్రసంగిస్తూ శ్రీ చౌ ఇలా ప్రకటించారు "తమ సార్వభౌమాధికారం పరిరక్షించుకొనడానికి హంగేరి ప్రజలు పాల్గొనిస్తున్న పోరాటాన్ని చైనా ప్రజలు సంపూర్ణంగా బలపరుస్తున్నారు"

"హంగేరిలో అమెరికా జోక్యం చేసుకొనడంవల్ల ప్రపంచంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిన"దని కూడా శ్రీ చౌ చెప్పారని సమైనా వార్తాసంస్థ ప్రకటించినది

నైరుతి ఆఫ్రికాకు ప్రత్యేక సంఘం

పంపాలని సమితికి స్కాట్ విజ్ఞప్తి

న్యూయార్కు, సెప్టెంబరు 27 నైరుతి ఆఫ్రికాలోని పరిస్థితిని పరిశీలించేందుకు సమితి ప్రత్యేక సంఘాన్ని పంపాలని ధర్మకర్తృత్వ మండలి ఎదుట పాకిస్థాన్ ఇస్తూ నైరుతి ఆఫ్రికాలోని క్రైస్తవ మతాధిపతి మైకేల్ స్కాట్ తెలిపారు

ఈ రాజ్యాన్ని దక్షిణాఫ్రికా పరిపాలిస్తుందో, పరిశీలించవలదో తెలిసికొనేందుకు ఒక సంఘాన్ని పంపాలని ఓవంబోలాండ్ ప్రతినిధి గజ్ కెకా అన్నారు నైరుతి ఆఫ్రికాను దక్షిణాఫ్రికా సమాఖ్యతో చేర్చేందుకు దక్షిణాఫ్రికా చేస్తున్న ప్రయత్నాలకు వీరు అధ్యంతరం చెప్పారు

ముందలి సోమవారంనాడు తిరిగి సమావేశం కానుంది అప్పుడే సమస్య పై సాధారణ చర్చ జరుగుతుంది.

బంగలక్ష్మివారి
సువాసన సబ్బులు: ప్రీతి (చంపక) , కుసుమీయ సువాసన
పైలట్ ప్రతివాడు ఉపయోగించదగిన స్నాన సబ్బు
రుజారి మనోహరమైనది.
వాషింగ్ సబ్బులు: మిల్‌కైట్ బార్ బట్టలను పాడవకుండా తెల్లగను, శుభ్రపరచు
వాషింగ్ బార్ గాను, నుంజాను.
ది బంగిలక్ష్మి సోప్ వర్క్సు ప్రైవేట్ లి॥
7 చౌరంగి రోడ్డు, కలకత్తా-13

దక్షిణ రైల్వే

క్విక్ ట్రాన్సిట్ సర్వీస్

1-10-57 నుండి పొదుపులను పెంచ బళ్ళు పరిమితిలోను, అంతకు తక్కువ బరువులను కూడ త్వరితముగా వారమునకు రెండుసార్లు (1) పాలకొల్లు నుండి రాజమండ్రి, అనకాపల్లి, (2) రాజమండ్రి, అనకాపల్లెలనుండి పాలిమూరి కు రవాణాచేయుటకు ప్రత్యేక పదుపాయములు చేయబడినవి. ఈ పద్ధతి ప్రకారము రవాణాకాలము, సరకులు బట్వాడా చేసికొనుటకు నిర్ణయింపబడిన రోజులు ఈ దిగువ వివరింపబడినవి.

స్టేషను బయలుదేరినది	స్టేషను చేరునది	ట్రాన్సిట్ టైము మొత్తము రోజు	బట్వాడాకు నిర్ణయింపబడిన రోజులు
పాలకొల్లు	రాజమండ్రి	5	బుధవారం, శుక్రవారం
పాలకొల్లు	అనకాపల్లి	5	బుధవారం, శుక్రవారం
రాజమండ్రి	పాలిమూరి	6	శుక్రవారం, ఆదివారం
అనకాపల్లి	పాలిమూరి	5	శనివారం, సోమవారం

2. నిర్ణీతకాలములో సరకులను అందుకొను స్టేషనునకు వాటిని చేర్చి డెలివరీకి విలంబలిగించుట ఈ పద్ధతియొక్క ఆశయము

3 అధిక చార్జీతో క్విక్ ట్రాన్సిట్ చార్జీగా ఒకయాపాయి 6 పైసల చొప్పున మొత్తము పరుకునకు అయ్యేటట్లైతే కనిష్ఠ పైసలు కనీసము 4 అణాలకు తక్కువగాకుండ ఈ పద్ధతి ప్రకారము బట్వాడా చేయబడిన ప్రతి కనిష్ఠ పైసలు మొంటు చార్జీచేయబడును.

4 ఒకవేళ నిర్ణీతకాలముదాటి పదరు కనిష్ఠ పైసలు అప్పగింపబడినట్లయితే ముందు పనులుచేయబడిన క్విక్ ట్రాన్సిట్ చార్జీ వాపసుచేయబడును వాపసుకు సంబంధించిన అన్ని దరఖాస్తులు ఆయా స్టేషనుమాస్టరుకు పంపవలెను

5 బాగసుల ఎలాటుమెంటుకుగాను, చిన్నవస్తువుల బట్వాడాకుగాని ఈ పద్ధతిలో ప్రత్యేక పదుపాయము లేమియు జరుపబడవు.

6 ఇతర వివరములు పాలకొల్లు సర్వీస్ ఏజంటునుండిగాని రాజమండ్రి, అనకాపల్లి స్టేషనుమాస్టర్లనుండిగాని పొందవచ్చును

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

తలనొప్పి, శీతజ్వరం, నొప్పులు, జలుబు, జ్వరం నుండి
తక్షణ ఉపశమనకు

బెగాల్ ఇమ్యూనిటీ

నేషనల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
(యునైటెడ్ కింగ్‌డమ్‌లో చాపి పబ్లిసిటి ఇన్ క్లోజ్డ్ జవాబుదారి పరిమితము)
ఈ క్రింది బ్రాంచీలలో సేవింగ్స్ బ్యాంకు అకౌంట్లు పనితులున్నవి

కలకత్తా	అమృతసర్
కలకత్తా స్ట్రాండ్	కాన్పూరు
బొంబాయి	ఢిల్లీ
మద్రాసు	న్యూఢిల్లీ
మద్రాసు మౌంట్‌రోడ్డు	టూటికోరిన్
కె సుబ్బారావు	కొచ్చిన్

చెక్కులద్వారా డబ్బు తీసుకోవచ్చును.
మద్రాసు మౌంట్‌రోడ్ బ్రాంచీలో ప్రస్తుతపు వడ్డీ రేటు సంవత్సరానకు 2½%
ఇతర బ్రాంచీలలోని రేట్లు దరఖాస్తుచేసి తెలుసుకొనవచ్చును
ప్రధాన కార్యాలయము 8 కాస్టు హౌస్ రోడ్
ఉపకార్యాలయము 158 మౌంట్ రోడ్
కె ఎం లాంబర్ట్
మేనేజరు.

ఎగుమతులు
నేడు
రెండు విధముల
ఉపయోగ పడుచున్నవి

మిక్కిలి ప్రమాదకరమగు సంత తక్కువకు ప్రస్తుతములో దిగజారియున్న మన విదేశీ మారకము ద్రవ్య యెగుమతులు వలన వృద్ధి చెందును.
అధిక ఎగుమతులనగా, అధిక పారిశ్రామికోత్పత్తి, దీనిద్వారా ద్వితీయ పంచవర్ష ప్రణాళిక సులభముగా పూర్తిచేయవచ్చును.
ఇండియన్ బ్యాంకులోనున్న మేము, విదేశీ రవాణా విషయములలో పూర్తివివరములతో మీకు కావలసిన సలహాల నివ్వ సంసిద్ధముగా నున్నాము

ది ఇండియన్ బ్యాంకు లిమిటెడ్
ప్రధాన కార్యాలయము జార్జిటౌన్ రోడ్, మద్రాస్ - 1



దక్షిణ ఇండియా యందంతట, ఇండియాలోని ప్రధాన నగరములలోను, సిలోన్, మలయా, సింగపూరులలోను బ్రాంచీలు గలవు
ప్రపంచమంతటా కరస్పాండెంట్లు గలవు.
కార్యదర్శి
డి పి. పార్థసారథి.
KJ-22

సిరియాకు సౌదీ అరేబియా తోడ్పాటు

సౌదీ రాజు ప్రకటన

డమాస్కస్, సెప్టెంబరు 27 "సిరియా కాని, మరి ఏ సోదర అరబ్ దేశం కాని దురాక్రమణకు గురిఅయితే సౌదీ అరేబియా ఆ దేశానికి తోడుగా నిలిచి పోరాడుతుం"దని సౌదీ రాజు గతరాత్రి ఇక్కడ ప్రకటించారు

సిరియా నాయకులతో రెండు రోజులపాటు జరిపిన సంభాషణలు ముగిసిన తరువాత సౌదీ రాజు ఇంకా ఇలా ప్రకటించారు "సిరియా వల్ల పొరుగు దేశాలకు ప్రమాదం కలగడం సంభవం కాదని నేను విశ్వసిస్తున్నాను పైగా పొరుగు దేశాలతో సహకరించాలని సిరియా కోరుతున్నది

"అనేకరకాల వదంతులు వ్యాపించి అనుమానం కలగడానికి చిక్కులు ఏర్పడడానికి కారణమైన ఈ సమయంలో సిరియా దర్శించడం నాకు చాల ఆనందంగా ఉన్నది"

ఉజిపువర్గాల హర్షం

కైరో, సెప్టెంబరు 27 సౌదీ రాజు చేసిన ప్రకటనపట్ల ఈజిప్టు అధికార వర్గాలవారు హర్షం వెలిబుచ్చారు ఈ ప్రకటన పశ్చిమ ఆసియాలో పరిస్థితి చక్కపడడానికి దోహదం ఇస్తుందని వారు భావిస్తున్నారు సిరియా పొరుగు దేశాలు సిరియాలో మార్పులపట్ల ఆందోళన వెలిబుచ్చినదంటూ అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డలెస్ ఇటీవల ఆరోపించారు సౌదీ రాజు ప్రకటన ఆ ఆరోపణను ఖండిస్తున్నందుకు ఈజిప్టు అధికారులు హర్షిస్తున్నారు

సౌదీ రాజు సిరియా నాయకులతో మంతనాలు జరిపినసమయంలో ఇరాక్ ప్రధాన మంత్రి డమాస్కస్ దర్శించడానికి ఈజిప్టు అధికారులు విశేషమైన ప్రాధాన్యం ఇస్తున్నారు ఇటీవల ఇజ్రేలు యుద్ధపరికరాలు

పాక్షిక నిరాయుధీకరణ ఒప్పందం

బ్రిటిష్ విదేశాంగమంత్రి సూచన

లండన్, సెప్టెంబరు 26 పాక్షిక నిరాయుధీకరణ ఒప్పందం జరుపుకొనడానికి ఇంకా అవకాశం ఉన్నదని బ్రిటిష్ విదేశాంగమంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్ నేడు ఇక్కడ చెప్పారు ఆయన ఈరోజున న్యూయార్కునుంచి ఇక్కడికి తిరిగివచ్చారు

బ్రిటన్ చిన్నద్వీపం కావడంచేతను యుద్ధమంటూ సంభవిస్తే ఇట్టే బాంబుయుద్ధే ప్రమాదం ఉండడంచేతను నిరాయుధీకరణ విషయంలో ఇతరదేశాలకు ఎంత ఆసక్తి ఉన్నదో బ్రిటన్‌కు అంతే ఆసక్తి ఉన్నదని శ్రీ లాయిడ్ చెప్పారు

అసంఖ్యాకంగా చెలరేగుతున్నవి ఈ పరిస్థితిలో అరబ్ దేశాల మధ్య చీలికలు ఏర్పడడంవల్ల ఇజ్రేలు లాభం చేకూరుతుందని సౌదీ అరేబియా, ఇరాక్ సూచించినదని ఇక్కడి రాజకీయవర్గాల వారు చెప్పారు

ఇరాక్ ప్రధాని

బాగ్దాద్, సెప్టెంబరు 27: ఇరాక్ ప్రధాని శ్రీ అలీ జబదత్ అలీ అయూబీ ఈరోజున డమాస్కస్ నుంచి ఇక్కడికి తిరిగి వచ్చారు సిరియా అధ్యక్షుడు శ్రీ షుక్రీ ఎల్ కువాట్లీ, ప్రధాని శ్రీ సబ్రి అస్సాలీ, సౌదీ అరేబియా రాజు సౌదీ రాజులతో తాను జరిపిన సంభాషణలనుగురించి మాట్లాడుతూ, "అరబ్ దేశాలక్షేమంద్రష్ట్యా స్నేహపూరితమైన వాతావరణంలో సంభాషణలు జరిగినందుకు" శ్రీ అలీజబదత్ సంతృప్తి వెలిబుచ్చారు

ఆయన ఇక్కడికి తిరిగి వచ్చిన వెంటనే మంత్రివర్గాన్ని సమావేశపరచి తాను డమాస్కస్‌లో జరిపిన సంభాషణలుగురించి నివేదించారు.

ఎమెన్‌పై బ్రిటన్ దురాక్రమణ

ప్రమాదమని హెచ్చరిక

న్యూయార్కు, సెప్టెంబరు 27 బ్రిటిష్ దురాక్రమణఫలితంగా ఎమెన్ మనుగడకే ప్రమాదం వాటిల్లినదని ఎమెన్ ఈరోజున విశ్వరాజ్యసమితికి నివేదించినది

సమితి సర్వసభ్య సమావేశంలో ప్రపంచవ్యవహారాలపై జరుగుతున్న చర్చలో జాల్గొంటూ, బ్రిటిష్ సాయుధబలాలు అక్రమంగా "దక్షిణ ఎమెన్‌ను ఆక్రమించిన"వని ఎమెన్ ప్రతినిధి శ్రీ బాఫిక్ చాముండి ప్రకటించారు

(బ్రిటన్ రక్షణలోవున్న ఏడెన్ ప్రాంతం ఎమెన్‌లో భాగమని ఎమెన్ వాదం బ్రిటన్ దానిని కొనసాగిస్తున్నది)

బ్రిటన్ సాయుధబలాలు ఆ ప్రాంతాన్ని చాలసంవత్సరాలక్రిందట ఆక్రమించినవని, అప్పటినుంచి తరచుగా ఎమెన్ ప్రాంతంపై దాడులు జరుపుతున్నవని, ఈ సంవత్సరం ప్రారంభం నుంచి ఆ దాడులు నిరంతరాయంగా సాగుతున్నవని శ్రీ చాముండి ఆరోపించారు

"దక్షిణ ఎమెన్‌ను బ్రిటన్ ఆక్రమించడం ఆక్రమణ ఇది ఎమెన్ సార్వభౌమాధికారానికి భంగం కలిగిస్తున్నది అంతర్జాతీయన్యాయానికి, సమితిప్రణాళికకు విరుద్ధం దీనివల్ల చాల తీవ్రమైన పరిణామాలు సంభవించగలవు. బ్రిటన్ తన దురాక్రమణ చర్యలను నిలుపుచేసి, ఈ సమస్య న్యాయసమ్మతమైనవిధంగా, సంతృప్తికరంగా పరిష్కరించడానికి సహకరిస్తుందనే ఆశాభావంతో దీనిని సమితికి నివేదిస్తున్నా"మని కూడా ఎమెన్ ప్రతినిధి చెప్పారు

ఒక కప్పు మంచి టీకి
తగినంతసేపు మాత్రమే వుంచాలి



Printed and Published for Nageswara Rao Estates (private) Ltd, by S. Radha Krishna, The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St., Madras-1 Editor S Sambhu Prasad